# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

మంగళవారం

హైదరాబాద్

04.03.2025

సంపుటి : 15 సంచిక: 175

పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## నేడే ఆస్ట్రేలియాతో టీమిండియా అమీతుమీ

హ్యాట్రిక్ విజయాలతో గ్రూప్-ఏలో టాపర్‌గా నిలిచిన టీమిండియా.. మంగళవారం దుబాయ్ వేదికగా జరిగే తొలి సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ అనంతరం వన్డే ఫార్మాట్‌లో భారత్, ఆస్ట్రేలియా తొలిసారి తలపడుతున్నాయి. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి వన్డే ప్రపంచకప్ 2023 ఓటమికి బదులు తీర్చుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు గ్రూప్-బీలో ఒకే ఒక్క మ్యాచ్ గెలిచిన ఆసీస్.. వర్షం సాయంతో సెమీ ఫైనల్ బెర్త్ దక్కించుకుంది. ఇంగ్లండ్‌పై సంచలన విజయాన్నందుకున్న ఆసీస్ అఫ్గానిస్థాన్, సౌతాఫ్రికాతో జరగాల్సిన మ్యాచ్‌లు వర్షంతో రద్దయ్యాయి. దాంతో సరైన మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా ఆసీస్.. సెమీ ఫైనల్లో టీమిండియాను ఢీ కొంటుంది. అంచనాలు లేకుండా బరిలోకి దిగి టీమిండియాకు షాకివ్వాలనే పట్టుదలతో ఉంది.



## బూతు జోకులు ప్రతిభ అనుకుంటున్నావా?

- అసభ్య పదజాలం టాలెంట్ కాదు
- భావప్రకటనా స్వేచ్ఛకు పరిమితులు ఉన్నాయి
- యూట్యూబర్ రణ్‌వీర్ అల్లహబాదియాకు సుప్రీం చీవాట్లు
- సామాజిక నిబంధనలకు లోబడి ఉండాలని దర్మాసనం సూచనలు

**ఢిల్లీ:** ఈ నెల 7న 'ఇండియాస్ గాట్ లేటెంట్ షో' లో బూతు వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ రణ్‌వీర్ అల్లహబాదియాకు సుప్రీం కోర్టు చీవాట్లు పెట్టింది. హాస్యం కోసం పబ్లిక్ షోలలో బూతు జోకులు వేయడం ప్రతిభ అనుకుంటున్నావా..? అని మందలించింది. అదే సమయంలో ఆయన తన 'ది రణ్‌వీర్ షో' ను పునః ప్రారంభించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది. అయితే తన షోలో చేసే ప్రసారాలు మన సామాజిక నిబంధనలకు లోబడి ఉండాలని సూచించింది. ఏదైనా ప్రోగ్రామ్‌లో ప్రసారం చేయకూడని అంశాల గురించి, అందుకు సంబంధించిన నియమ నిబంధనల గురించి ప్రభుత్వం ప్రచారం చేయాలని సూచించింది. తన 'రణ్‌వీర్ షో' పునఃప్రారంభానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ రణ్‌వీర్ అలహాబాదియా దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పై విధంగా స్పందించింది.

బిగ్ రిలీఫ్..కాగా ఇండియాస్ గాట్ లేటెంట్ షోలో ఈ నెల 17న యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా ఓ కంటెస్టెంట్‌కు బూతు ప్రశ్న వేశాడు. మీ పేరెంట్స్ శృంగారాన్ని మీరు ఒకసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనుకుంటారా..? లేదంటే అంతటితో ఆపేస్తారా..? అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్న నెటిజన్లకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. పబ్లిక్ షోలో ఇలాంటి ప్రశ్న అడగటం ఏమిటని పలువురు మండిపడ్డారు. దాంతో రణ్‌వీర్ షోను బ్యాన్ చేశారు. ఆయనపై కేసులు నమోదు చేశారు. తన షోలు ప్రదర్శించరాదనే ఆంక్షలను సడలించాలని, తన వద్ద 280 మంది ఉద్యోగులకు ఇదే ఉపాధి అని అల్హాబాదియా మరో పిటిషన్‌లో అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

# ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య

### బీజేపీ అభ్యర్థికి పట్టంగట్టిన కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ టీచర్స్

- మొదటి ప్రాధాన్యత ఓటుతో మల్క కొమరయ్య ఘన విజయం
- సిట్టింగ్ ఎమ్మెల్సీని కాదని సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఉపాధ్యాయ సంఘాలు
- నెల రోజుల్లోనే ప్రత్యామ్నాయంగా ఎదిగి బిగ్ ఫైట్ ఇచ్చిన బీజేపీ అభ్యర్థి
- ఫస్ట్ ప్రియారిటీ ఓట్లతో గెలిచిన వారు తెలుగు రాష్ట్రాల్లో చాలా తక్కువ
- అలాంటి ప్రియారిటీతో గెలిచిన వారిలో ఇప్పుడు మల్క కొమరయ్య ఒకరు
- ఆయన గెలుపులో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేల పాత్ర అత్యంత కీలకం
- దృఢ నిశ్చయంతో ఆయన వెంట నిలిచిన బీజేపీ లీడర్లు, కార్యకర్తలు
- షెడ్యూల్ రాక ముందే అభ్యర్థులను ప్రకటించి మొదట్నుంచి కాషాయం పార్టీ దూకుడు
- అలాగే నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం



**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీ ఫలితాల్లో సంచలన విజయం నమోదైంది. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మొదటి ప్రాధాన్యత ఓటుతో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయం సాధించారు. ఎలిమినేషన్ లేకుండానే మొదటి ప్రాధాన్యత కావాల్సిన కోటా కింద 12,959 ఓట్లు సాధించారు. ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన అభ్యర్థులను కూడా మల్క కొమురయ్య ఓడించి.. 12 వేలకు పైగా ఓట్లు సాధించారు. ఈ స్థానానికి మొత్తం 25,041 ఉపాధ్యాయుల ఓట్లు పోలవ్వగా.. వాటిలో 24,144 చెల్లుబాటయ్యాయి. 897 ఓట్లు చెల్లనివిగా అధికారులు గుర్తించారు. అయితే గెలుపు కోసం 12073 ఓట్లు కావాల్సి ఉండగా.. మల్క కొమరయ్యకు 12,959 ఓట్లు పోవ్వగా మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే ఘన విజయం సాధించారు. అయితే ఈ స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న రఘోత్తమ్ రెడ్డికి కేవలం 429 ఓట్లు మాత్రమే పోలవటం గమనార్హం. ఈ స్థానం నుంచి బరిలో నిలిచిన వంగ మహేందర్ రెడ్డికి 7,182, అశోక్ కుమార్‌కు 2,621 ఓట్లు వచ్చాయి. మరోవైపు నల్గొండఖమ్మంవరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. ఇక్కడ తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికీ గెలుపు కోటాకు సరిపడా ఓట్లు రాలేదు. దీంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టగా.. రెండో ప్రాధాన్యత ఓట్లతో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. ఈ స్థానంలో నర్సిరెడ్డి రెండో స్థానంలో, మూడో స్థానంలో స్వతంత్ర అభ్యర్థి హర్షవర్ధన్, నాలుగో స్థానంలో మరో స్వతంత్ర అభ్యర్థి పూలరవీందర్, ఐదో స్థానంలో బీజేపీ అభ్యర్థి సరోత్తమ్‌రెడ్డి నిలిచారు. మరోవైపు మెదక్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. కరీంనగర్‌లో ఈ ఓట్లు లెక్కింపు చేపడుతున్నారు. ఇప్పటి వరకు కేవలం లక్ష ఓట్లు మాత్రమే ప్రాథమిక లెక్కింపు జరిగింది. అందులో 8,000 ఓట్లను చెల్లనివిగా అధికారులు గుర్తించారు. మరో 1,50,000 ఓట్లు లెక్కించాల్సి ఉంది. అయితే ఈ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిల మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

**గెలుపే లక్ష్యంగా..**

రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలతో ఇండిపెండెంట్ అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటాపోటీగా తలపడ్డారు. కాంగ్రెస్ పట్టభద్రుల స్థానంలో ప్రత్యక్షంగా తలపడుతుండగా.. బీజేపీ మూడు స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపింది. ఈ ఎన్నికను కాంగ్రెస్‌తోపాటు బీజేపీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నియోజకవర్గం పరిధిలో నలుగురు ఎంపీలున్న బీజేపీ గెలుపుపై పట్టుదలతో భారీ వ్యూహంతో వ్యవహరించింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ బీజేపీ ప్రచార శైలిని స్వయంగా పర్యవేక్షించారు. బీఆర్ఎస్ పోటీలో లేకపోవడంతో అధికార కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదిగేందుకు వచ్చిన అవకాశాన్ని ఏమాత్రం జారవిడుచుకోవద్దనే దృఢ నిశ్చయంతో నిలించింది. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి తోపాటు పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో అధిక ఓటర్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోనే ఉండడంతో.. స్థానికులైన బండి సంజయ్ ఇక్కడ పార్టీకి భారీ మెజార్టీ తెచ్చేందుకు యత్నించారు. బీజేపీ వ్యూహాత్మకంగా ప్రతి 20 మంది ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జ్‌ని ఏర్పాటు చేసి.. ఓటర్లందరినీ కలుసుకుపోయింది. పోల్ మేనేజ్మెంట్లో దిట్ట అయిన బీజేపీకి సంఘ్ మద్దతు ఉండడంతో పాటు మైక్రోలైవల్లో బలమైన యంత్రాంగం కలిసొచ్చింది.

**మొదటి నుంచి దూకుడే..**

ఈ ఎన్నికల్ని చాలా సీరియస్‌గా తీసుకుని బీజేపీ వర్కౌట్ చేసింది. షెడ్యూల్ రాక ముందే తమ అభ్యర్థులను ప్రకటించి అప్పట్నుంచి దూకుడుగానే ఉంది. అంగబలం, అర్ధ బలం ఉన్న వారినే అభ్యర్థులుగా ప్రకటించి సాధారణ ఎన్నికల స్థాయిలో మేటర్‌ని సీరియస్‌గా తీసుకున్నారు కాషాయ నేతలు. ఈ ఎన్నికల ఓటర్లంతా చదువుకున్న వారు కావడం, ఆయా వర్గాల్లో తమ పార్టీకి పట్టుందన్న నమ్మకంతో ఎట్టి పరిస్థితుల్లో సత్తా చాటాలని కమలదళం ముందుకెళ్లింది. జరుగుతున్నది ఎమ్మెల్సీ ఎన్నికలే కదా... అందులోనూ ప్రభావం చూపగలిగే గ్రాడ్యుయేట్స్ సీటు ఒక్కటే. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణను కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉన్న బీజేపీ ఢిల్లీ పెద్దలు.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ నినాదం ఎత్తుకొని లబ్ధి పొందాలని కాంగ్రెస్ ఆశించిన క్షేత్రస్థాయిలో పరిస్థితులు కొంత భిన్నంగా మారాయి. కాంగ్రెస్ చెబుతున్న కులగణన పార్టీకి లాభంతో పాటు నష్టం కూడా చేకూర్చింది.



## అర్జెంట్‌గా పిల్లల్ని కనండి

- గతంలో ఫ్యామిలి ప్లానింగ్‌పై ఫోకస్ చేశాం.. ఇప్పుడు అవసరం లేదు
- డీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం
- అదే జరిగితే లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది

**చెన్నై:** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి" అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. "పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.

# మా వాటాలు మాకివ్వండి!

### నికర జలాల ప్రాజెక్టులపై లెక్క తేల్చాలి

- కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కల్పించాలి
- కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ అధిక నీటిని తీసుకుంటోంది
- నీటి తరలింపును అడ్డుకోవాలని మేము కేంద్రాన్ని కోరాం



**చట్టం ఢిల్లీ:** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా..

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకువెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చేప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడి హట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామన్నారు.



## సీఎం మార్పు తథ్యం

- కాంగ్రెస్ ఇంఛార్జి మారారంటే.. ఇక మారేది రేవంత్ రెడ్డే
- సీఎం ఛేంజ్ అనే మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారు
- డిసెంబర్‌లో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మార్పు ఖాయం
- మూటల పంచాయతీ నడుస్తోంది.. ఒక్క మంత్రి కూడా సీఎంని ఖాతరు చేయట్లేదు

**హైదరాబాద్:** బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి మారారంటే.. ఇక మారేది ముఖ్యమంత్రేనని అన్నారు. రాహుల్ గాంధీ టీమ్ నుంచి కొత్త ఇంఛార్జిని పెట్టారన్నారు. సోమవారం ఆయన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'సీఎం ఛేంజ్ అనే మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారు. సీఎంను మార్చేందుకు ఆమె గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయం. వనపర్తి సభలో ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పింది. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది. ఒక్క మంత్రి కూడా సీఎంని ఖాతరు చేయడంలేదు' అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో నాలుగు స్తంభాలాటగా మంత్రి వర్గం నడుస్తోందని విమర్శించారు. తెలంగాణ కేబినెట్‌లో కలహాలు, కథలు కథలుగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఈ ఆగస్టు వరకూ తెలంగాణలో సీఎం మార్పు తథ్యమని మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు. ఆమెకు రాహుల్ గాంధీ అప్పగించిన టాస్క్ ఒక్కటే.. సీఎం ఛేంజ్ ఆపరేషన్ అంటూ చమత్కరించారు.

**మిలటరీ మాస్టర్ ప్లాన్స్ ఆయనదే..**

తెలంగాణ ఆడపిల్లల ఆశీర్వాదం కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన మీనాక్షి నటరాజన్ ఆశీర్వాదం ఉంటేనే రేవంత్ సీఎంగా కొనసాగుతారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి కామెంట్స్ చేశారు. మంత్రులు.. సీఎంను లెక్క చేయడం లేదని, స్వయంగా రేవంత్ పార్టీ ఇంచార్జ్ ముందుకు చెప్పుకున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇన్‌డైరెక్ట్‌గా సీఎం ఛేంజ్ ఇండికేషన్ ఇచ్చినట్లు తెలుస్తోందని, సీఎం రేవంత్‌ను పని చేయనివ్వడం లేదని భట్టి, ఉత్తమ్, పొంగులేటిని అనుమానిస్తున్నారని, మూటల పంచాయతీ నడుస్తోందన్నారు. ఎవరి శాఖ వాళ్లదే అన్నట్లుగా ఉంది. తప్పనిసరి పరిస్థితుల్లో తాము ఎస్ఎల్బీసీకి వెళ్లిన తర్వాత సీఎం రేవంత్ అక్కడకు వెళ్లివచ్చారన్నారు. 'ప్రతీ అంశం ఢిల్లీకి చెరవేస్తున్నది.. రేవంత్‌ను ఏ పని చేయకుండా అడ్డుకుంటున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని అనుకుంటున్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## ఈఈగా పదోన్నతి పొందిన శ్రీమన్నారాయణను సన్మానించిన టిఎన్‌జీఓస్ నాయకులు



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఎం.శ్రీమన్నారాయణ నియమితులయ్యారు. ఆర్ అండ్ బి డీఈఈగా నిజామాబాదు ఎస్ ఈ కార్యాలయంలో పనిచేసిన ఆయనకు ఈఈగా పదోన్నతి లభించింది. సోమవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు సుమన్ ఆధ్వర్యంలో ఈఈగా పదోన్నతి పొందిన శ్రీమన్నారాయణను సన్మానించారు. ఆర్ అండ్ బీ ఈఈ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం నాయకులు శేఖర్, చిట్టి నారాయణ రెడ్డి, శ్రీనివాస్, జాకిర్, జాఫర్, ప్రకాష్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత...



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా ముత్యంపేట్ గ్రామానికి చెందిన మంగళపల్లి విజయ (51) క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నడంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మురికి వంశీకృష్ణ సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచి ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తరఫున అభినందనలు తెలియజేశారు.ప్రతిరోజు చాలామంది వివిధ చికిత్సల నిమిత్తమై రక్తం కావాలని ప్రార్థించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలి రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

## ఈ నెల 9న ఛలో హైదరాబాద్

- **పద్మశాలీలు తరలి రావాలి**




**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ మరియు 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభలను ఈ నెల 9న ఉదయం 10 గంటల నుండి హైదరాబాద్‌లోని నాంపల్లిలోగల ఎగ్జిబిషన్ గ్రౌండ్ జరుగుతాయని పద్మశాలి సంఘం 11వ తర్ప అధ్యక్షులు భీమర్తి సురేందర్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేంవత్ రెడ్డి, విశిష్ఠ అతిథులుగా పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్రమంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ చైర్మన్లు, పద్మశాలి జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఉదయం 7గంటలకు శ్రీ మార్కండేయ మందిరం నుండి బస్సులు బయలుదేరుతాయని, పద్మశాలి కులబాంధవులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## జాతీయస్థాయిలో కాంతి విద్యార్థులు ప్రతిభ




**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** హైదరాబాద్ లో విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ పోటీలలో కాంతి హై స్కూల్ కి చెందిన విద్యార్థులు రుద్రాన్ష్ మరియు స్వజిత్ లు సత్తా చాటారు. రుద్రాన్ష్ వేదిక్ మ్యాథ్ లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని ఛాంపియన్ గా నిలవగా, స్వజిత్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకుని బెస్ట్ పెర్ఫార్మర్ గా నిలిచాడు. రుద్రాన్ష్ 5000 క్యాష్‌ప్రైజ్ గెలుచుకోగా, స్వజిత్ 2000 క్యాష్‌ప్రైజ్ గెలుచుకున్నాడు.ఈ సందర్భంగా కాంతి హై స్కూల్ ఫౌండర్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో వివిధ పాఠశాలలు పాల్గొన్న పోటీలలో కాంతి విద్యార్థులు ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయిలో అవార్డులు పొందడం వారికెంతో సంతోషకరమని, ఇంతకు ముందు కూడా జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు ఎన్నో అవార్డులను గెలుచుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనర్ విశాలి ని అభినందించారు. విద్యార్థులు ఇటువంటి కీర్తి శిఖరాలను ఎన్నో అధిరోహించాలని వారిని ఆశీర్వదించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై లబ్ధిదారులకు అవగాహన



**చట్టం ధర్పల్లి ;** ధర్పల్లి మండలంలోని సీతయీపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఆ శాఖ అధికారులు సత్యనారాయణ, ప్రభు, మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ తదితరులు సోమవారం సీతయీపేట గ్రామంలో నీ 113 మంది లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి వారికి ఇందిరమ్మ గృహాల నమూనాను మార్కు వేసి చూపించారు. సమావేశంలో ప్రింటును ప్రదర్శించి ధర్పల్లి మండల కేంద్రంలో నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూన గృహాలు నిర్మించుకుంటే ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల సహాయంతో నిర్మాణం పూర్తవుతుందని వారు సూచించారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం అందించే ఐదు లక్షల సాయం విడతల వారీగా లబ్ధిదారులకు అందుతుందని , ఇంటిని నమూనా ప్రకారం నిర్మించుకోవాలని సూచించారు. ఎంపీ ఓ రాజేష్, మాజీ సర్పంచ్ లొక్కడి విజయ రాములు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ట్రిపుల్ ఐటీలో ఉచిత సిమ్యులేటర్లపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ఆర్జీయూకేటీ ఈసీఈ డిపార్ట్మెంట్, చండీగఢ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ ఐ టి టి టి ఆర్)తో కలిసి, "ఉచిత సిమ్యులేటర్లను ఉపయోగించి, ల్యాబ్ సబ్జెక్టులను బోధించడం" అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ని నిర్వహించింది. వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రయోగశాలలలో ఉచిత సాఫ్ట్‌వేర్ ప్రాముఖ్యత, ప్రయోజనాలను నొక్కి చెప్పారు. ఓపెన్ సాఫ్ట్‌వేర్ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడంలో ప్రపంచ సమాజాల పాత్రను హైలైట్ చేశారు. ఐదు రోజుల వర్క్‌షాప్ లో ఉచిత సిమ్యులేటర్లను ఉపయోగించి ఎలక్ట్రానిక్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ల్యాబ్ సబ్జెక్టులను సమర్థవంతంగా బోధించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో ఫ్యాకల్టీ సభ్యులు, ల్యాబ్ సిబ్బందిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఫ్యాకల్టీ, ల్యాబ్ సిబ్బందితో సహా ఇరవై ఐదు మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమం స్కై లాబ్, వర్చువల్ ల్యాబ్స్, ఆరెంజ్ ఫర్ మెషిన్ లెర్నింగ్, టింకర్‌క్యాడ్ రంగంలోని ఇతర ముఖ్యమైన సాధనాల వంటి ఓపెన్ సాఫ్ట్‌వేర్ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడంలో ప్రపంచ సమాజాల పాత్రను హైలైట్ కోఆర్డినేటర్ డాక్టర్ జీవీస్ యస్ కేఆర్ నాగాంజనేయులు చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి రణధీర్ సాగి, అసోసియేట్ డీన్ డాక్టర్ కె మహేష్, ఈసీఈ విభాగం అధిపతి సాయి రాధాకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు నివేదిక ఇచ్చిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి



**చట్టం ఆర్మూర్:**ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ సీఎం పిటిషన్ పై తప్పుడు నివేదిక ఇచ్చిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి ఛాంబర్ కు వినతి పత్రాన్ని అంటించారు. అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జీ వీ నరసింహారెడ్డి, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలు మాట్లాడుతూ, ఆర్మూర్ మున్సిపల్ అక్రమాలపై సీఎంఓ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సిఎంఓ నుండి అడిషనల్ కలెక్టర్ అంకిత్, కి విచారణ చేయాలని ఆదేశాలు వచ్చాయన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ విచారణ చేయమని చెప్పితే 144 అక్రమ ఇంటి నంబర్లు రద్దు చేశామని నివేదికలో పొందుపరిచారు కానీ ఇప్పటివరకు ఆ ఇంటి నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు, కొన్ని వ్యాపార సముదాయాలు కాంప్లెక్స్లు ఇప్పటికీ అవి కిరాయికి ఇచ్చి అక్రమ కబ్జాదారులు దర్జాగా ఉన్నారని ఎలాంటి నోటీసులు కానీ వాటిపై ఎలాంటి చర్యలు కానీ తీసుకోలేదని ఆరోపించారు. మున్సిపల్ ఆటో ట్రాలీలపై అక్రమాలు కాలం చెల్లిన ఆటో ట్రాలీలను రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ లేకున్నా యదార్చగా వాటిని వినియోగించుకుంటున్నారు. అదే సామాన్యుడి వాహనాలు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇన్సూరెన్స్ లేకున్నా వాటిపై ఆర్టీవో అధికారులు చలాన్లు విధిస్తారు, మరి వీటిపై ఎందుకు విధించట్లేదు రిజిస్ట్రేషన్ ఎందుకు చేయలేదు అని ప్రశ్నిస్తే కోవిడ్ 19 కారణంగా చేయలేదు అని చెప్తున్నారన్నారు. ఎంత సిగ్గుచేటు అంటే 2019 నుండి 2025 వరకు వాహనాలను రిజిస్ట్రేషన్ చేయకపోవడం వాటికి ఇన్సూరెన్స్ కూడా లేకపోవడం ఎంత అవినీతికి పాల్పడుతున్నారో స్పష్టంగా అర్థం అవుతుంది. సీఎమ్ఓ అధికారులకు కూడా తప్పుదోవ పట్టిస్తూ నివేదిక సమర్పించారు.పెర్కిట్, కోటర్మూర్ ప్రాంతంలోని ఇరిగేషన్ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. అని ఎన్నోసార్లు భారతీయ జనతా పార్టీ ఫిర్యాదు చేసి ఉద్యమం చేస్తే ఇప్పుడు ఆ యొక్క షాపింగ్ కాంప్లెక్స్ ని సీస్ చేశామని తప్పుడు నివేదిక పంపించారు. అలాగే పెర్కిట్ శివాలయం వెనకాల ఉన్నటువంటి 36 ఎకరాల అక్రమ వెంచర్లో మాటు కాలువలు కబ్జా చేసి అక్రమ లేఔట్ చేశారని ఫిర్యాదు చేస్తే, మిషిన్ భగీరథ ట్యాంక్ నిర్మాణం చేసి పైపులైన్ వేయాల్సి ఉంటే దానిపై ఫిర్యాదు చేసిన ఆ అంశంపై ఎలాంటి విచారణ చేయకుండా దాటి వేసే పని చేశారు దీన్ని బట్టి చూస్తే ఈ కమిషనర్ కాంగ్రెస్ పార్టీకి కొమ్ముగాస్తున్నట్టా గత పాలకులు అయినటువంటి బిఆర్ఎస్ నాయకులకు కొమ్ముగాస్తున్నట్ట అర్థం అవ్వట్లేదు లేదా కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు కలిసి కమిషనర్ తో అక్రమాలు చేయిస్తున్నారు అనేది ప్రజలు గమనిస్తున్నారు అని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీలో ఉన్నప్పుడు వినయ్ రెడ్డి కూడా వీటిపై ధర్నా చేశారని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి ఆ అక్రమాలకు మద్దతు పలుకుతూ అన్ని పూడ్చే పని పెట్టుకున్నారని ఆరోపించారు అడిషనల్ కలెక్టర్ అంకిత్, స్పెషల్ ఆఫీసర్ గా చార్జ్ తీసుకున్న తరువాత ఇంతవరకు ఆర్మూర్ మున్సిపల్ కి రాలేదని ఐఏఎస్ అంటే ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అనుకున్నాం కానీ ఐఏఎస్ ఆఫీసర్ అయినటువంటి అంకిత్, ఇండియన్ అడ్జస్ట్మెంట్ సర్వీస్ గా పని చేస్తున్నారని ఆరోపించారు అడ్జస్ట్మెంట్ సర్వీస్ గా పని చేయాలనుకుంటే వెంటనే ఉద్యోగాలకు రాజీనామా చేసి రాజకీయ పార్టీలో చేరి పని చేసుకోండి అని ఆరోపించడం జరిగింది. కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ కోడ్ ఉన్నా గానీ కొబ్బరికాయలు కొట్టడమే పనిగా పెట్టుకున్నారని ఏ హోదాలో కొబ్బరికాయలు కొడుతున్నారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆరోపించడం జరిగింది. వారికి వత్తాసు పలుకుతున్నటువంటి అధికారులు వారి ఇంట్లో ఆఫీసులలో పని చేసుకోండి తప్ప ప్రజలు కడుతున్నటువంటి పన్నులు పై జీతాలు తీసుకొని పర్సనల్ వ్యక్తులకు పనిచేయడం ఏంటని ఆరోపించడం జరిగింది కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డికి దమ్ముంటే 24 కోట్లు మున్సిపల్ నిధులు వెనక్కి వెళ్లిపోయాయని వాటిని తిరిగి తీసుకువచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. తీసుకొచ్చిన తర్వాత కొబ్బరికాయలు కొట్టుకోవాలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జస్సు అనిల్, మాజీ పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్, మాజీ కౌన్సిలర్ ఆకుల శ్రీను, మాజీ సర్వసమాజ అధ్యక్షులు ఆకుల రాజు, పాన్ శీను, ఆరే రాజేశ్వర్, గుగులోత్ తిరుపతి నాయక్, ఖాందేశ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

- **పేదలకు ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది..**
- **సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం...**



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ముగ్గు పోసి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదలకు, బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకోవడానికి అవసరమైన అన్ని మౌళిక వసతులను సిద్ధం చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. జాప్యం లేకుండా ఇళ్ళను నిర్మించుకోవాలని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడుతున్నట్టు విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ పాలనలో పేద ప్రజల సొంతింటి కళ నెరవురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, దానాయక్ దామోదర్ రావు, దుగ్యల సంతోష్ రావు, సతీష్‌రావు, ఆనంద రావు, కాల్వల శ్రీనివాస్, బిరుదు కృష్ణ, అబ్బాయి గౌడ్, శేఖర్, మాతంగి లచ్చయ్య, సుల్తానాబాద్ మండలం యూత్ అధ్యక్షులు అజయ్, దాసరి రాజమల్లు, తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి, మల్లయ్య, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు 3నెలల వేతనం చెల్లించాలని నిరసన

- **పెండింగ్ సమస్యలు**
- **పరిష్కరించాలని డిమాండ్**



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ చీర్లవంచ గ్రామ పంచాయతీ కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిపి కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ 3 నెలల పెండింగ్ వేతనాన్ని వెంటనే చెల్లించాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రింకోర్టు చెప్పిన విదంగా 26 వేల కనీస వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎష్ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాదభీమా సౌకర్యం 20 లక్షలు ఇవ్వాలని, ప్రతి పిజిలో ఉన్న ట్రాక్టర్ లకు ఇన్సూరెన్స్ కల్పించాలని, నూకలమర్రిలో ట్రాక్టర్ పై నుండి పడి చనిపోయిన కార్మికునికి 5 లక్షల హామీని అధికారులు మాట నిలుపుకోని,ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ట్రాక్టర్‌లకు ఇన్సూరెన్స్ ఉన్నట్లయితే ఆ కార్మికునికి ఇన్సూరెన్స్ డబ్బులు ఉపసయోగపడేవని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంబంధిత మంత్రి సీతక్క కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కార్మికుల పెండింగ్ వేతనాలు 3 నెలలవి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా కన్వీనర్ దుండ్రపెల్లి రవీందర్, మండలకార్యదర్శి తాళ్లపల్లి రాములు, ఈసరి దేవయ్య, గుడికందుల రమేష్, కురుమ గున్నయ్య, కాసన్న, రాయనర్సు, చిట్యాల రాజయ్య తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్



**చట్టం ఆర్మూర్:**ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నారాయణ పాఠశాలలో ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు చేశారన్నారు. పదవ తరగతి విద్యార్థులు తమ మనసులోని భావాలను వ్యక్తపరిచారని తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. పదవ తరగతి విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జి.ఎం.గోపాల్ రెడ్డి, డి.జి.ఎం.రమణ రెడ్డి, ఏ.జి.ఎం. శివాజీలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ నరేష్, అజీమా, కల్పనా, ఏఓ నవీన్, డిన్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన ఎంపీడీవో



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం రెవెన్యూ గ్రామం నీలా పేపర్ మిల్ లో సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు షబానా బేగం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎంపీడీవో వెంకట జాదవ్ భూమి పూజ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ రెవెన్యూ గ్రామమైన నీలా పేపర్ మిల్ కు 125 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది అని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వము 5 లక్షల రూపాయలు నిధులను విడతలవారీగా బేస్ మిట్ లేవల్ కు లక్ష రూపాయలు, సజ్జ లేవల్ కు 1,25,000, స్లాబ్ కు 1,75,000, పూర్తి ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని తప్పనిసరిగా నాణ్యతతొ కుడిన పనులతో చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిలు, కరోబార్ రమేష్, ఎస్.కె నసీర్, గంగాధర్, శారు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహంలో ఆరోగ్య శిబిరం



**చట్టం రాజంపేట :** రాజంపేట మండలానికి సంబంధించిన వైద్యాధికారి జంగంపల్లి విలేజ్ లో ఉన్న వసతి గృహంలో, బిక్నూర్ మండల్ లో కేజీబీవి బాలికలకు ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 45 మంది బాలికల వైద్య పరీక్షలు నిర్వహించి 42 మంది విద్యార్థులకు మందులు అందజేశారు. అనంతరం ఆరోగ్యం పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజూర్, శ్రీలత ఏఎన్ఎం, హాస్టల్ స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో నరేష్ బాబు దంపతులు



చట్టం, సిద్దిపేట (దుబ్బాక) : కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భద్రాచల రామయ్య కళ్యానానికి మేము సిద్ధం అంటూ రామనామ స్మరణ గంటపాటు చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామభక్తిని చాటుకున్నాడు సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు దంపతులు. వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు కి తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ మన చేతులతో ఓలిచి అందించే తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల సీతారాముల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ గోటి తలంబ్రాలలో పాల్గొనాలని కోరారు. గ్రామ, గ్రామాన పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## ఊపందుకున్న ఉపాధి హామీ పనులు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కూలీలకు పని కల్పించే ఉద్దేశంతో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ కొబ్బరి కొట్టి సోమవారం పనులను ప్రారంభించారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యే విధంగా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటిస్తూ పనులలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉల్లి శోభన్ ఉపాధి హామీ మేటీలు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియాలో శృతి మించితే చిప్పకూడే...

- **విద్వేషపూరిత పోస్టులపై పోలీసుల నజర్..**
- **రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కేసులే**







**చట్టం, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** చేతిలో సెల్ఫోన్ ఉంది కదా అని ఏవి పడితే అవి వైరల్ చేయకూడదు. అవమానకర, అసభ్యకర సమాచార మార్పిడికి అడ్మిన్లే బాధ్యులు. ఈ విషయాల్లో పిల్లలు భాగస్వాములు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. పదే పదే తప్పుడు సోషల్ మీడియా పోస్టులు పెడితే రౌడీషీట్, సస్పెక్ట్ షీట్, సైబర్ బుల్లీస్ షీట్లు తెరుస్తారు. ఇవి ఒకసారి ఎవరిపైనైనా నమోదైతే ఉపసంహరించడం అంత సులువు కాదు...

ఆధునిక సమాజంలో మాటలకంటే సెల్ఫోన్ మీటలే ప్రమాదకరంగా మారుతున్నాయి. ఫోన్ చేతిలో ఉంది కదా అని సోషల్ మీడియాలో అవసరం లేకున్నా అనాలోచితంగా అసభ్యకర పోస్టులను, వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ ఆ రోజుకి ఆనందం పొందుతున్నప్పటికీ చివరకు కటకటాలపాలవుతున్నారు. చట్టాలు ఏం చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంతో పాటు తప్పుడు పోస్టులు పెడితే ఎలాంటి కేసులు నమోదు చేయవచ్చో తెలుసుకుందాం...

సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టే వారిపై చర్యలు తీసుకోవడానికి మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధమైంది. ట్విటర్, ఫేస్బుక్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థులపై కొందరు విరుచుకుపడుతున్నారు. పార్టీలు, రాజకీయ నేతలను టార్గెట్గా చేసుకుని కొంద రు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్గా చేసుకుని మరికొందరు పోస్టులు పెడుతున్నారు. ఇలాంటి పోస్టుల విషయంలో ఫిర్యాదులు వస్తేనే ఇప్పటివరకు స్పందించిన పోలీసులు.. ఇప్పుడు నేరుగా చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాక సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

**ఐటీ చట్టం ప్రకారం శిక్ష తప్పదు**

సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరమైన, చట్టవిరుద్ధమైన పోస్టులు పెట్టేవారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000ప్రకారం చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందంటున్నారు. అలాంటివారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని పేర్కొంటున్నారు. అదేవిధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

**భవిష్యత్ అంధకారం :**

ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై పాలక, ప్రతిపక్ష పార్టీల సోషల్మీడియా టీమ్లు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఆ పోస్టులను చూసి స్పందిస్తున్న కొందరు తమ పార్టీ, నాయకుడిపై అభిమానం చాటుకోవాలన్న తపనతో విచక్షణ మరచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. అనవసర విషయాల్లో తలదూర్చి ఆపద కొనితెచ్చుకుంటున్నారు.

**కేసులతో నష్టమిలా**

చదువులు, ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్లేవారు పోలీసుల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాన్ని (ఎన్వోసీ) తీసుకోవాలి. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినప్పుడు హిస్టరీ ప్రొఫైల్ తీస్తారు. ఏవైనా కేసులుంటే ఎన్వోసీ ఇవ్వరు.

ఒక్కసారి కేసు నమోదైందంటే వారిపై పోలీసుల నిఘా ఉంటుంది. దీనివల్ల పిల్లల తల్లిదండ్రులకూ ఇబ్బందే. కేసులు నమోదైతే వారు దొరకనిపక్షంలో కన్నవారిని స్టేషన్కు తీసుకొస్తారు.

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా, అసత్య ప్రచారాలు చేసినా లైకులు కొట్టినా అంతే సంగతులు. పోలీసు యంత్రాంగం చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది.

**చట్టాలు, శిక్షలు :**

భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఐటీ చట్టం, సైబర్ క్రైమ్స్ యాక్ట్ ప్రకారం ఫేక్, మార్ఫింగ్ చిత్రాలు, వీడియోలు వ్యాప్తి చేసి, అవతలి వ్యక్తుల వ్యక్తిత్వ హననానికి పాల్పడినట్లయితే
67 ఆఫ్ ఐటీ చట్టం కింద కేసు
నేరం రుజువైనట్లయితే మూడేళ్ల జైలుశిక్ష
జరిమానా రూ.5 లక్షలు..

**అసభ్యకర పోస్టులు పెట్టినట్లయితే**

67 ఏ ఆఫ్ ఐటీ చట్టం కింద కేసు
5 ఏళ్ల పాటు జైలు శిక్ష
రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం
ప్రముఖ వ్యక్తుల పేర్లతో (ఇంపర్షన్)
66డీ ఆఫ్ ఐటీ చట్టం కింద కేసు
3 ఏళ్లు జైలు శిక్ష
లక్ష రూపాయల జరిమానా..

**తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి**


బీఎన్ఎస్(భారత న్యాయ సంహిత) చట్టంలోని 336(4) సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు.
సమాజంలో సంఘాలు, సమూహాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినట్లయితే
భారత న్యాయ సంహిత చట్టంలోని 356(2) సెక్షన్తో పాటు పరువునష్టం కింద కేసులు నమోదు చేసే అవకాశంజుగుప్సాకరంగా ఉన్న ఫొటోలు, వీడియోలు ఆన్లైన్లో అప్లోడ్ చేస్తే
ఎలక్ట్రానిక్స్ ఎవిడెన్స్గా పరిగణించి భారత న్యాయ సంహిత చట్టంలోని 353(2) సెక్షన్ కింద కేసు.

**సోషల్ మీడియాలో ఇలా చేయడం నేరం :**

ఉద్దేశపూర్వకంగానో లేదా దురుద్దేశంతో సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడకూడదు. ఇలాంటి సమాచారాన్ని ప్రజలకు షేర్ చేయవద్దు. జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేయకూడదు. క్షణికానందం కోసం రాజకీయ నాయకులు, ప్రత్యర్థులు, విరోధులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే జీవితం అంధకారమవుతుంది.

**- పి.కుశ కుమార్, కొత్తగూడ ఎస్ఐ ..**

## సిద్దేశ్వరుని సేవలో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి



**చట్టం ఆర్మూర్:**ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్ధుల గుట్టపై సోమవారం రోజు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి దంపతులు సిద్దేశ్వరునికి పంచామృతలతో అభిషేకాలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుట్టపై గల రామాలయం, దత్తాత్రేయ మందిరం, దుర్గామాత, ఎల్లమ్మ తల్లి, హనుమాన్, అయ్యప్ప ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. వీరి వెంట ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అయ్యప్ప శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతిని ధి:** వేములవాడ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ కల్యాణకట్టలో తల నీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని తరించారు. కోడెమొక్కుల క్యూలైన్లో సుమారు రెండు గంటలపాటు నిరీక్షించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రారంభమైన దివ్యాంగుల సహాయ ఉపకరణముల శిబిరం

**మొదటిరోజు శిక్షణ శిబిరానికి హాజరైన సాంఘిక సంక్షేమ అధికారి ఉమా హారతి**



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (ALIMCO) ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములకై మొదటిరోజు ఎంపిక శిబిరం స్థానిక ధర్మ విద్యాలయం స్కూల్ లో నిర్వహించారు. ఈ మొదటిరోజు శిక్షణ శిబిరానికి అసి స్టెంట్ ట్రైని కలెక్టర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి ఉమా హారతి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ శిబిరానికి వచ్చే ప్రతి ఒక్క దివ్యాంగులు ,సదరం సర్టిఫికెట్, బీపీఎల్ రేషన్ కార్డ్, యుడిఐడి కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించడం జరిగింది, భారత ప్రభుత్వ ఏడీఐపీ పథకం కింద గుర్తించబడిన, అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు అయిన బ్యాటరీ వీల్ చైర్స్, మోటరైజ్డ్ ట్రై సైకిల్స్, హ్యాండ్ ప్రొఫైల్డ్ ,ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను ఈ శిబిరంలో ఎంపికైన దివ్యాంగులకు అందివ్వడం జరుగుతుందని పై సహాయక ఉపకరణాలు పొందుటకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. మొదటిరోజు ఎంపిక శిబిరానికి 108 మంది దివ్యాంగులు వివిధ సహాయ ఉపకరణాల కోసమై అప్లై చేసుకోవడం జరిగిందని ఈరోజు హాజరు కాని దివ్యాంగులకు ఇంకా రెండు రోజులు తేదీ 4.03.2025 మరియు 05.03.2025 ఇదే ధర్మ విద్యాలయం స్కూల్ లో ఎంపిక శిబిరం ఉంటుంది కాబట్టి ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, జహీరుద్దీన్, రాములు, అలిమ్కో ప్రతినిధులు, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది హాజరయ్యారు

## ముగిసిన ఇండక్షన్ ట్రైనింగ్ : అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మూడు రోజుల ఇండక్షన్ ట్రైనింగ్ భాగంగా ముగింపు కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విజయలక్ష్మి విచ్చేసి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అన్ని వృత్తుల కన్నా చాలా గొప్పదైనదని మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, మీరు నూతనంగా ప్రభుత్వ సర్వీసులోకి వచ్చారు కావున నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపై ఉందని పిల్లలకు ప్రాథమిక స్థాయిలో చదవడం రాయడం లెక్కించడం వంటి ప్రక్రియలు సాధించేలా విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి మీరు తోడ్పడాలని చెప్పారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులను మౌలిక భాష గణిత సామర్థ్యాలను సాధించేలా విద్యార్థులు గణిత చతుర్విధ ప్రక్రియలు సాధించేలా అభ్యసన ఫలితాలను సాధించే దిశగా మీ బోధన వ్యూహాలు ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంను ఉద్దేశించి క్వాలిటీ కోఆర్డినేటర్ లక్ష్మణ్ మాట్లాడుతూ బోధనలో సాంకేతికతను ఉపయోగించినట్లయితే మరింత సమర్థవంతంగా విద్యార్థులకు బోధించవచ్చునని విద్యా ప్రమాణాల ఆధారంగా బోధన కొనసాగించాలని నిర్మాణాత్మక మరియు సంగ్రహణాత్మక మూల్యాంకనం ద్వారా విద్యార్థులలో అభ్యసన ఫలితాలను అంచనా వేసి వారి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుడు తోడ్పడాలని తరగతి గదిలో ఉపాధ్యాయుడు విద్యార్థి స్థాయిని తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రణాళిక తయారు చేసుకొని విద్యా బోధన చేయాలని అన్నారు . కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ గారు పాల్గొన్నారు ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో విషయ నిపుణులుగా రామయ్య స్వామి, మధుసూదన్, రఘునందన్, శ్రీకాంత్, గణేష్ మల్లికార్జున్, ఈశ్వర్ వీరితోపాటు జిల్లాలో 143 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



- **హాస్టల్ భవనంపై దూకిన బాలిక**
- **వైస్ ప్రిన్సిపల్ హేళన మాటలకు మనస్థాపం చెందిన బాలిక**
- **కొత్తగడి రెసిడెన్షియల్ స్కూలు సందర్శించిన చిగుళ్లపల్లి రమేష్ కుమార్**
- **విద్యార్థినికి అండగా ఉంటాం**
- **మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ కుమార్**

**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు కొత్తగడి రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి అండగా ఉంటామని చిగుళ్లపల్లి రమేష్ కుమార్ అన్నారు.వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ లో టీచర్ వేదింపులు భరించలేక పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేసుకుందని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి రావడం జరిగింది. అందుకు వెంటనే స్పందించిన ఆయన విద్యార్థిని పరిస్థితి ఎలా ఉంది, ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడానికి గల కారణాలు ఏంటి అని వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్ దగ్గర విద్యార్థిని తల్లిదండ్రులు ధర్నా చేస్తున్నారని తెలియడంతో స్పీకర్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి వెళ్ళిన చిగుళ్లపల్లి రమేష్ కుమార్ విద్యార్థినితో మాట్లాడి ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ తో మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా విద్యార్థినితో ఫోన్లో మాట్లాడి మీకు నేను అండగా ఉంటానని, ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని బాధ్యులను శిక్షిస్తుందని భరోసా ఇచ్చారు.

## కరాటే లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన వేదం విద్యార్థులు




**చట్టం, బోథ్ :** స్థానిక వేదం పాఠశాల విద్యార్థులు 3వ నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 నిర్వహించిన కరాటే పోటీల్లో జాతీయస్థాయిలో సత్తా చాటి వెండి మరియు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. జోహా సిల్వర్ కటాస్, హరిని సిల్వర్ కటాస్, సహస్ర సిల్వర్ కటాస్, మేఘన సిల్వర్ కటాస్, అభిలాష్ సిల్వర్ కటాస్, సాయి వర్ధన్ సిల్వర్ కటాస్, శ్రీమాన్ సిల్వర్ కటాస్, సంహిత సిల్వర్ కటాస్, మరియు శ్రీ చరణ్ బ్రాంజ్ కటాస్ లు సాధించారు. మెడల్ లు సాధించిన విద్యార్థులను పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ అభినందించారు. విద్యార్థులని మెడల్స్ సాధించేలా తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ రాజేశ్వర్ కు అభినందించారు.

## స్కానింగ్ సెంటర్ల తనిఖీ



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందుగల అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్ ,పి సి పి ఎన్ డి,కమిటీ మెంబర్స్ ద్వారా కలెక్టర్ ఆదేశానుసారం నేడు తనిఖీలు నిర్వహించారు, ఆర్, ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్,కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ నందు స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్ జనవరి ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు, స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా వేస్తామన్నారు.భూపాలపల్లి జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా 5 సెంటర్లను నేడు తనిఖీ నిర్వహించడం జరిగినది మిగిలినవి రేపు నిర్వహిస్తామని తెలిపారు. నిర్దేశించినటువంటి ఫార్మేట్ లో వీరి యొక్క డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో డి ఎం, హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తాసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్ రాహుల్ శర్మ



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం, నూతన రీచ్లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగు ప్రాంతాలల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్ ఈ ఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటికీటలాడిన సిద్దుల గుట్ట



**చట్టం ఆర్మూర్:**ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్ధుల గుట్టపై సోమవారం రోజు అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి నవనాథ సిద్దేశ్వరునికి పంచామృతలతో విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపైగల దత్తాత్రేయ స్వామి, దుర్గామాత, అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి, ఎల్లమ్మ తల్లి ఆలయాలలో పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో రామాలయం నుండి కోనేరు వరకు భక్తి పాటలు నిత్యలు చేస్తూ స్వామివారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాతల సహాయంతో అన్న పూజ నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అలాగే దూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్న భక్తులకు సౌకర్యార్థం గుట్టపైన కాటేజీల నిర్మాణం కొనసాగుతుందని భక్తులు ఇట్టి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ వారు సూచించారు. ఎవరైనా విరాళాలు ఇవ్వాలనుకున్నవారు దాతలు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ సుమన్, పిసి గంగారెడ్డి, కోడిగెల మల్లయ్య, ప్రొద్దుటూరు చరణ్ రెడ్డి, జిమ్మీ రవి సంధ్య పట్టు శంకర్, కొంతం మంజుల మురళీధర్, చందేసి శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, హజారి సతీష్, అలిశెట్టి నరేష్, రామా గౌడ్, సిద్దులగుట్ట సేవా సమితి, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులకు విశ్వశాంతి జాతీయ పురస్కారం



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** ఆర్యాణి సకల వేదిక ఆధ్వర్యాన రవీంద్ర భారతిలో జరిగిన కార్య క్రమం లో వ్యాఖ్యాత, గాయకులు డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యుల కు విశ్వ శాంతి జాతీయ ఉగాది పురస్కారం ప్రధానం చేసి సత్కరించింది. సంస్థ అధినేత డాక్టర్ దూడపాక శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖసినీ దర్శకులు సముద్ర మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న వారిని అవార్డులతో సత్కరిస్తున్న సంస్థ అధ్యక్షులు డాక్టర్ దూడపాక శ్రీధర్ అభినందనలు తెలియచేస్తు మరెన్నో గొప్ప కార్య క్రమాలు నిర్వహించాలని అంటూ అవార్డు గ్రహీతలందరికి అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో నటి మోడల్ మిస్ యూనీవర్స్ ట్రాన్స్ కుమారి మేకల హర్షిణి, సంగీత నాట్య గురువు బి. కె అపర్ణ, కవి విమర్శ కులు శతాధిక పుస్తక ప్రచురణ కర్త డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, కళాపోషకులు, పారిశ్రామిక వేత్త అరిసేన పల్లి శ్రీనివాస్,సీనియర్ సెలబ్రేటి మేకప్ ఆర్టిస్ట్ శ్రీమతి కుంచాల లావణ్య, సెలబ్రేటి ప్రోమేకప్ ఆర్టిస్ట్ తుమ్మ స్రవంతి అతిధులుగా పాల్గొన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి మణి రాయల్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులు వ్యవహరించినారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని యాభై కి పైగా విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు అందచేసి సత్కరించింది.

# నేడే(మార్చ్ 4) జాతీయ భద్రతా దినోత్సవం

▶ **జాగ్రత్తలు పాటించండి... హాయిగా జీవించండి**

ఉద్యోగులు, కార్మికులు, ఇతర ప్రజలు భద్రత, ఆరోగ్య రక్షణను తమ జీవితంలో భాగంగా నిర్వర్తించుకునేలా చేయడం కోసం, భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడంకోసం ప్రతి సంవత్సరం "జాతీయ భద్రతా దినోత్సవం" ను మార్చి 4న జరుపు కుంటున్నారు.భారత దేశంలో పారిశ్రామిక కేంద్రమైన ముంబై లో కార్మికుల భద్రత గురించి చర్చ మొదలై,1962 లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమా వేశములో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన ఆంశాలమీద, ప్రమాదాల పట్ల అప్రమత్తత పెంచాలంటే చేయవలసిన ప్రచారము పైన , కార్మికులలో భద్రతపట్ల అవగాహన పెంచడం పైన నిర్వహణ కొరకు ప్రభుత్వపరంగా ఒక సంస్థ అవసరమని ఒక నిర్ణయానికి వచ్చారు. ఆ తర్వాత పారిశ్రామిక భద్రతపైన తొలి సమావేశము 1965 లో ఢిల్లీ లో నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాలు,ఉద్యోగ సంఘాలు,పలు సంస్థల నిర్వాహకులు పాల్గొన్న ఆ సభలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు.డిసెంబర్ లో జరిగిన సమావేశములో నిర్ణయించగా, మార్చ్ 04,1966 న జాతీయ భద్రతామండలి ఏర్పడింది. కార్మిక మంత్రిత్వ శాఖ కింద పనిచేసే ఆ మండలి ప్రారంభమయిన మార్చి 04 నే "జాతీయ భద్రతా దినోత్సవం" గా జరపాలని నిర్ణయించారు.ఆ రోజు నుండి వారం రోజులు పాటు భద్రతావారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన పెంచే ప్రయత్నం చేస్తున్నారు. స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ఈ సంస్థ భద్రత, ఆరోగ్యము, పర్యావరణ అంశాలను దేశములోని వివిధ ప్రాంతాలకు చేరవేయడం ప్రధాన లక్ష్యంగా, పారిశ్రామిక రంగానికి చెందిన వారినందరినీ ఇందులో భాగస్వాములను చేయడం రెండవ లక్ష్యముగా, భద్రత కల్పించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు పాత్రను గుర్తెరిగి అనుసరింపచేయడం మూడో లక్ష్యంగా ఈ సంస్థ కృషిచేస్తుంది.ఇందులో భాగంగా సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లు, ఉద్యోగులు, కార్మికులతో భద్రతా ప్రతిజ్ఞను చేయించడం, ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, అవి జరిగినపుడు ఎలా స్పందించాలనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఉద్యోగులు, సామాన్య ప్రజలు తమ జీవనవిధానంలో, వృత్తుల్లో భద్రత, ఆరోగ్య రక్షణ ను ఒక అంతర్గత భాగంగా మలుచుకునేలా చేయడం వల్ల ప్రమాదాలను నివారించ వచ్చని నిరూపించారు. పొట్టనింపుకోవడానికి ఎంత కష్టమైన పనులైనా, ఎంత ప్రమాదకరమైన పనులైనా కార్మికులు చేస్తుంటారు. ఈ పనుల్లో కొంత మంది కాళ్లు, చేతులు పోగొట్టుకుంటే, మరి కొందరు ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు. ప్రతి పనిలోను ఏదో ఒక ప్రమాదము ఉండే ఉంటుంది. కొన్ని రకాల ప్రమాదాలు ముందుగా గుర్తించి జాగ్రత్తపడవచ్చు. కాని జరుగుచున్న అధిక ప్రమాదాలు అజాగ్రత్తవల్ల సంభవిస్తున్నావే.అవి రహదారి ప్రమాదాలైనా, పారిశ్రామిక ప్రమాదాలైనా మానవ నిర్లక్ష్యం వల్ల జరగడం దురదృష్టకరం. క్రమక్రమంగా ప్రమాదాల సంఖ్య పెరుగుచున్నందున పారిశ్రామిక , రహదారి భద్రతల మీద ప్రత్యేక దృష్టి పెట్టి తగు జాగ్రత్తలు పాటించడం వల్ల కొంతైనా ప్రమాదాలను తగ్గించవచ్చు. అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి వ్యక్తులు ఎలా బయటపడాలో అవగాహన ఉండడంవల్ల మరణాల సంఖ్యను తగ్గించే అవకాశం ఉంది.
కార్మికుడు కష్టపడ్డప్పటికి ఆనందంగా కుటుంబంతో ఉండాలంటే తప్పకుండా భద్రతానియమాలు పాటించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వాటిన్నింటిపై సరియైన అవగాహన ఉంటే కార్మికులు ఆనందంగా ఉండి, దేశం పురోభివృద్ధిలోకి వస్తుంది. జాగ్రత్తలు పాటించండి....భద్రంగా ఉండండి.



**గడప రఘుపతిరావు**
**రాష్ట్ర ఉత్తమఉపాధ్యాయ అవార్డుగ్రహీత**
**9963499282**
**raghupatiraog@gmail.com**

## ఉన్నత విద్యకు 10వ తరగతి కీలకం




**చట్టం ధర్పల్లి.;** ఉన్నత విద్య పై చదువుల్లో రాణించాలనుకునే విద్యార్థులందరూ 10వ తరగతి నీ కీలకంగా భావించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని, ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్ హైస్కూల్ లో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరీక్షల్లో ప్రధానంగా విద్యార్థులు ఒత్తిడిని విడనాడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష సాధన దిశగా అడుగులు వేస్తూ విజయం సాధించాలని సూచించారు. లిటిల్ హార్ట్ పాఠశాల విద్యార్థులను క్రమశిక్షణగా తీర్చిదిద్దుతూ చదువులో రాణింప చేస్తున్నారని కొనియాడారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించి మండలంలో పాఠశాల కు గుర్తింపు తేవాలన్నారు. ఫేర్వెల్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అల్లరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిఏ .శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు బిఏ .సాధన, డైరెక్టర్లు లాబీ శెట్టి మహేష్,ప్రశాంత్ ,నరసయ్య, సతీష్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గిరిజన బాలబాలికలకు స్పోర్ట్స్ శిక్షణ

▶ **జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి**



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 202526 విద్య సంవత్సరానికి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ (క్రీడా పాఠశాలలో) బోయినపల్లి నందు కాయకింగ్, కేనోయింగ్, ఫెన్సింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ నందు గిరిజన బాల బాలికలకు శిక్షణ ఇవ్వడం జరుగతుందని, ఈ పాఠశాలలో 5వ తరగతిలో (బాలురు 10, బాలికలు 10), మరియు మిగిలినపాయిన 6వ తరగతి (బాలురు 3,బాలికలు 1), 7వ తరగతి (బాలురు 5, బాలికలు 2), మరియు 8వ తరగతి (బాలురు 1, బాలికలు 3) అడ్మిషన్ల ప్రవేశానికి గాను విద్యార్థిని విద్యార్థుల ఎత్తు బరువు స్టాండింగ్ బ్రాడ్ జంప్ వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో 30మీ. ఫ్లయింగ్ స్టార్ట్ ఫ్లెక్సీబిలిటీ టెస్ట్ 800మీ పరుగు పందెం పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా పై ఖాళిలకు ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పాఠశాలలో ప్రవేశానికి గాను ఐ టి డి ఏ మైదాన ప్రాంత జిల్లాలకు సంబందించిన బాలబాలికలు అర్హులు ఈ వాటర్ స్పోర్ట్స్ పాఠశాల లో శిక్షణ పొందు బాల బాలికలకు ప్రత్యేకమైన ఆహారం, వసతి, స్పోర్ట్స్ దుస్తులు షూస్ మరియు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన గిరిజన బాలబాలికలు రెండు (2)పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, స్కూల్ బోనఫైడ్ ఆధార్ కార్డు జీరాక్స్ సర్టిఫికెట్స్ తో తేది 09.03.2025 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం,వికారాబాద్ నందు మరియు ఈ క్రింద పేర్కొన సమీప కార్యాలయం నందు నిర్ణిత సమయంలో దరఖాస్తు చేసుకొనవలెను. మరిన్ని వివరాలకు 8639388553 కి సంప్రదించగలరు.

| క్ర.సం | ఎంపిక స్థలము | ఇన్ ఛార్జ్ అధికారి | ఫోన్ నెంబర్ |
|---|---|---|---|
| 1 | గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల మర్పల్లి | టి.కుమార్ | 9542972094 |
| 2 | గిరిజన బాలుర వసతి గృహం కుల్కచర్ల | ఆర్.రాజేందర్ | 9959293604 |
| 3 | గిరిజన బాలికల వసతి గృహం, తాండూర్ | ఆర్.భాగ్య లక్ష్మి | 9701487643 |
| 4 | గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, బొంరాస్పేట్ | నవనీత | 6305674797 |

## ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలు

▶ **46,62,375 రూపాయల జరిమాన వసూలు**

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాదీ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమానాను ఒక్క నెలలోనే వసూలు చేయడం జిరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.




ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీసేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం ఫిటెనెస్ రెన్యువల్ టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పోందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రజావాణికి 133 ఫిర్యాదులు

▶ **పెండింగ్ లేకుండా చూడాలి : అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 133 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్ భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ ఆయిల్ రైతులు ఆందోళన చెందవద్దు

▶ **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయిల్ పామ్ విస్తీర్ణ పథకములో భాగంగా నిర్మల్ జిల్లాలో గత (3) సంవత్సరాలుగా ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం (202223) లో 1322 రైతులు 3567 ఎకరాలలో మరియు 202324 లో 1548 మంది రైతులు 3498 ఏకరాలో మరియు 202425 సంవత్సరములో 423 రైతులకు గాను 1073 ఏకరాల్లో సాగు చేస్తున్నారు. ఆయిల్ పామ్ పంట 36 నెలల తరువాత గెలలు కోత కి రావడం జరుగుతుంది అనగా జూన్ 2025 నెల తరువాత 3500 ఎకరాల లో తోటలు దిగుబడి కి రానున్నవి. మొదటి సంవత్సరం ఏకరాకు సరాసరి 2 టన్నుల దిగుబడి వచ్చే అవకాకాశం ఉన్నది. మన నిర్మల్ జిల్లా కి అధికారికంగా ప్రీ యూనిక్ కంపనీ ద్వారా ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటు కు ప్రభుత్వం అనుమతి ఇవ్వటం జరిగినది. వీరు సకాలంలో పరిశ్రమ ఏర్పాటు చేయనప్పటికిని ఆయిల్ పామ్ పంటలోని ప్రతి గెలను ప్రీ యూనిక్ కంపనీ కొనవాలసి ఉంటుంది. దీని కొరకు రానున్న రోజుల్లో ఆయిల్ పామ్ గెలల కొనుగోలు కేంద్రాలను మండలాల వారిగా ఏర్పాటు చేయించడం జరిగుతుంది అట్టి కేంద్రాలను జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యములో ప్రీ యూనిక్ కంపనీ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున రైతులు ఆందోళన చెందనవసరం లేదు. ఆయిల్ పామ్ తోటల్లో పండిన ప్రతి గింజను, (గెలను) ప్రీ యూనిక్ కంపనీ ద్వారా కేంద్రాలలో కొనుగోలు చేయడం జరుతుంది. కావున రైతులు నిర్భయంగా ఉండాలని కోరడమైనది. సదరు ప్రీ యూనిక్ కంపనీ కి వీలైనంత త్వరగా పరిశ్రమ (ఫ్యాక్టరీ) పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

## LRS దరఖాస్తులు పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ నాగేష్

**చట్టం మెదక్ ప్రతినిధి :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా LRS దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో LRS పై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీ ప్రాంతాలలో దరఖాస్తు చేసుకున్న LRS లను క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బృందాలు పరిశీలించి, ఎటువంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. నీటిపారుదల శాఖ FTL, రెవెన్యూ ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాల మొదలైన వాటిని తనిఖీ చేయాలి, డాక్యుమెంటేషన్ తయారీ పరంగా మున్సిపల్ పంచాయతీ సిబ్బంది తనిఖీ చేయాలి. ఉమ్మడి సర్వే బృందం దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారం ఇచ్చి, వివరాలు మరియు వాస్తవాలను తెలుసుకోవడానికి మరియు




ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా LRS దరఖాస్తులను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.డిఆర్ఓ భుజంగరావు,మెదక్ RDO రమాదేవి, DPO యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు MPO మరియు సంబంధిత సిబ్బంది ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రాజీమార్గమే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి, వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటనలో అన్నారు. వివాదాలు ఒకసారి ప్రారంభమైతే, జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయి. కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, శాంతి సాధ్యమవుతుంది. జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో, మార్చి 8వ తేదీ వరకు నిర్మల్ పట్టణం, ఖానాపూర్ మరియు భైంసా కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

ఎలాంటి కేసులు రాజీ పడవచ్చు?
జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు
యాక్సిడెంట్ కేసులు
చీటింగ్ (మోసం) కేసులు
కొట్టుకున్న కేసులు
వివాహ బంధానికి సంబంధించిన కేసులు
చిన్న చిన్న దొంగతనం కేసులు
కరోనా సమయంలో నమోదైన కేసులు
డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు)
ఇతర రాజీపడదగిన కేసులు

కోర్టుకు ఎలా హాజరు కావాలి?
మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు మరియు నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి.




తమ ఆధార్ కార్డు తీసుకుని, సంబంధిత కోర్ట్ లేదా నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలి.
కోర్టులో హాజరైన వెంటనే, రాజీ ప్రక్రియను పూర్తి చేసి, కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుంది.

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు:**
కేసుల తక్షణ పరిష్కారం సంవత్సరాల తరబడి సాగే న్యాయపరమైన చికాకుల నుంచి విముక్తి సంఖ్యాబద్ధ (ఫార్మల్) కోర్టు ప్రక్రియ అవసరం లేదు లీగల్ ఫీజు, కోర్టు ఖర్చుల తగ్గింపుసులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్పీ తెలియజేసారు. కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి, న్యాయం పొందాలని సూచించారు.

## పలు వివాహ వేడుకల్లో మాజీఎమ్మెల్యే హాజరు

**చట్టం, భైంసా :** ముధోల్ నియోజకవర్గం భైంసా పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్ లో సోమవారం మాటేగం మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి కూతురి వివాహానికి హాజరై అనంతరం నూతన వధూవరులకు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆశీర్వదించారు. అంతకు ముందు నూతన వధూవరులను అక్షంతలు వేసి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుతూ ఆశీస్సులను దంపతులకు అందించారు. అనంతరం బంధువులతో కలిసి అలనాటి మధుర జ్ఞాపకాలు నెమరువేస్తూ సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చెంద్రే, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, బాసర మండలం సీనియర్ నాయకుడు జంగం రమేష్ శిందే, లక్ష్మణ్, ఓం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



## నీళ్ల ట్యాంక్ మీద నుండి దూకి ఆత్మహత్య



**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని లోని కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న విశాల్ వైన్స్ కు అంబేద్కర్ నగర్ కు చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి మందు త్రాగడం కోసం వెళ్లి రమేష్ తో ఏదో మాట అన్నాడని, మాట మాట పెరిగి రమేష్ అనే వ్యక్తి కొట్టి వైన్స్ దగ్గర నుండి బయటకు నెట్టి వేశాడని, అదే సమయం లో పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేస్తే బయటకు గెంటి వేశారని, నాకు అవమానం జరిగిందని క్షణికవేశం తో స్టేడియం దగ్గర ఉన్న నీటి ట్యాంక్ ఎక్కి అక్కడి నుండి రమేష్ అనే వ్యక్తి నా చావుకు కారణమని చంద్ర శేఖర్ దూకేసాడని బంధువులు, స్థానికులు ఆరోపించారు . చంద్ర శేఖర్ తమ్ముడు మాట్లాడుతూ.. మా అన్న తలకు దెబ్బ తగిలినప్పటి నుండి ఏదో మాట అంటాడని ఆ విషయం రమేష్ కు తెలుసనీ అన్నాడు. వాళ్లకి తెలిసి కూడా మా వాడి మీద చేయి వేసుకున్నారు. నాకు ఫోన్ చేసి విశాల్ వైన్స్ రమేష్ కొట్టాడు అని , ఆ మనస్థాపం తో ట్యాంక్ ఎక్కి ఆత్మ హత్య చేసుకుంటుంన్నాని నాతో అన్నాడని అన్నాడు .మా వాడు మంచిగా వున్నప్పుడు ఎంతో మందికి సాయం చేసాడని, ఇప్పుడు ఇలా అయ్యాడని చేర దీయకపోవడం బాధాకరమని, ఎంతైనా అతను కూడా ఒక మనిషేనని, అందరు వాణ్ణి మెంటల్ వాడి కింద చూడటం బాధాకరమని అన్నారు.

## ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

▶ **పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్**



**చట్టం /పరకాల :** 2020లో ఎల్ఆర్ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యాజమా నులకు, పేపర్ల మీద గీతలు చూసి కొనుగోలు చేసి ఇబ్బందులు పడుతున్న వారికి ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు ప్రభుత్వం మార్చి 31న సదవకాశాన్ని కల్పించింది. 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతావి కానీవి కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చు. మార్చి 31 వ తేది లోపు ఎల్ఆర్ఎస్ ఫిజు చెల్లించే వారికి ఎల్ఆర్ఎస్ రుసుములో 25% శాతం రాయితీ కూడా వస్తుందని పరకాల మున్సిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేష్ తెలిపారు.

## బేటి బచావో బేటి పడావో ప్రముఖ్యతపై డిగ్రీ విద్యార్థినులతో ఇంటరాక్ట్

▶ **జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఆవశ్యకత తెలీయజేసేందుకై జిల్లాలోని పలువురు డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినులతో సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థినులను వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు అన్ని రంగాలలో రాణించాలని, జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్తు ప్రణాళిక, మహిళా సాధికారత, బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యత, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి, సవిత, మిషన్ శక్తి బృంద సభ్యులు, విద్యార్థినులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం కుంటాల :** నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో సోమవారం సీనియర్ అడ్వాకెట్ సుదర్శన్ గోవర్ధన్ జనార్దన్ తండ్రి ఇటీవల స్వర్గసతులైన విషయం తెలుసుకొని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ రావు పటేల్ మరణ వార్త విని చింతిస్తూ అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపికుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు కష్టకాలంలో నేనున్నానంటూ ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి, కుంటల మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మహేష్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, బాసర మండలం కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు జంగం రమేష్ జుట్టు లక్ష్మణ్.మహేందర్, మాజీ సర్పంచ్ వెంకటేష్.గోపాల్ .అందకుర్ మధు సాయినాథ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ హాల్ టికెట్ ను ఆన్లైన్ లో తీసుకోవచ్చు

▶ **పెద్దపల్లి జిల్లా నోడల్ అధికారి కల్పన**



**చట్టం రామగుండం కమిషనరేట్:** ఇంటర్ విద్యార్థులు కాలేజీ ఫీజు కట్టకపోతే హాల్ టికెట్ ఇవ్వడం లేదని విద్యార్థిణి,విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని మీసేవ కు వెళ్లి ఆన్లైన్ లో మీ హాల్ టికెట్ పొందవచ్చు అని పెద్దపల్లి జిల్లా నోడల్ అధికారి కల్పన తెలిపారు.ఒక అరగంట ముందు గా ఎగ్జామ్స్ సెంటర్ కు చేరుకోవాలని తెలిపారు. https://tgbie.cgg.gov.in/ ఈ సైట్ లో హాల్ టికెట్ తీసుకొని నేరుగా ఎగ్జామ్స్ సెంటర్ కు వెళ్ళవచ్చని, ఆ హాల్ టికెట్ మీద ఎలాంటి స్టాంప్స్ అవసరం లేదని తెలిపారు.విద్యార్థుల కు మెడికల్, నీటి సౌకర్యాలు అన్ని సెంటర్స్ లో ఏర్పాటు చేశామని తెలిపారు.

# యాసంగి పంటకు సాగునీటికీ ఇబ్బందులు తలెత్తకూడదు

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
- **అధికారులకు వెల్లడి**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** యాసంగిలో పంటలకు సాగునీటిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం హైదరాబాదు సచివాలయం నుంచి యాసంగిలో సాగు నీరు, వసతి గృహాల తనిఖీ, సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధం, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, యాసంగిలో సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాల వారీగా సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి సంబంధించి వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ వసతి గృహాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయి కార్యాలయాలలో మొదలుకొని, జిల్లాస్థాయి కార్యాలయాలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వేసవిలో పంటలకు సాగు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బోరు బావుల ఆధారిత పంట పొలాల రైతులకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసే విధంగా ఇప్పటికే అధికారులతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 57 ప్రభుత్వ వసతి గృహాలలో ఇప్పటికే అదనపు కలెక్టర్ తో కలిసి పలు వసతి గృహాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా ప్రభుత్వ వసతి గృహాల్లో గుర్తించిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. వసతిగృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి రెండుసార్లు విద్యార్థుల తో కలిసి భోజనం చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వసతిగృహాలలో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ పలు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు చేపట్టామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోవేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి వనరులను శుభ్రంగా ఉంచడం, నీటి వృథాను నివారించడం, ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. వేసవి కాలంలో సాగు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి జిల్లాప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6305646600 సంప్రదించాలని, అలాగే మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయాలలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పి సి ఈ ఓ గోవింద్,డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం

**చట్టం /పరకాల ;**ఎక్సైజ్ స్టేషన్ పరకాల పరిధిలో వివిధ కేసులలో సీజ్ చేయబడిన టువంటి వాహనాలను డిస్టిక్ ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ వరంగల్ రూరల్ ఆదేశాలు ప్రకారం బుధవారం రోజున ఉదయం 11 గంటలకు డిస్టిక్ ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ వరంగల్ రూరల్ ఆధ్వర్యంలో పరకాల ఎక్సైజ్ స్టేషన్ నందు వేలం నిర్వహించబడునని ఆసక్తి కలవారు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరకాల నందు వాహనం అప్ సెట్ ప్రైస్ 50 శాతం డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనవలెనని పరకాల ఎక్సైజ్ సీఐ పి.తాతజీ తెలిపారు

## ఉచిత బస్ ప్రయాణం ప్రభావం – గల్ఫ్ వెళ్లిన ఆటో డ్రైవర్ మృతి

- **మృత దేహం స్వగ్రామానికి.**
- **కన్నీటి పర్యంతంలో గ్రామస్తులు.**
- **ప్రశాంత ఛాయలు అములుకున్నా**



**చట్టం ఆర్మూర్:**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం గుత్ప గ్రామానికి చెందిన చలిగంటి మోహన్, ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటో వ్యాపారం తగ్గడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయాడు. అప్పులు పెరగడంతో గత ఐదు నెలల క్రితం దుబాయ్ వెళ్లి డెలివరీ బాయ్‌గా పనిచేస్తుండగా ఫిబ్రవరి 23న కారు ప్రమాదంలో మరణించాడు. మార్చి 3న మృతదేహం స్వగ్రామానికి చేరుకోగా కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. మోహన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా, కుటుంబం ఆర్థికంగా దిక్కుతోచని స్థితిలో ఉంది. ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు గుమ్ముల నరేంద్ర మోహన్, కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బెంగళూరు బృందంతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో బెంగళూరు బృందం పర్యటించి ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ లో సమస్యలను నివృత్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులలో నెలకొన్న సమస్యల గురించి కలెక్టర్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందానికి వివరించగా సమస్యలను నివృత్తి చేసి చర్యలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందం సభ్యులు అనంతి ఆకాష్, ప్రీతితదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్. 31 మార్చ్ వరకు గడువు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పట్టణ వాసులకి తెలియజేయునది ఏమనగా తెలంగాణ ప్రభుత్వము ప్రకటించిన భూమి క్రమబద్ధీకరణ ఎల్.ఆర్.ఎస్ పథకం రుసుము 25% తగ్గింపు రాయితీ 31 మార్చి, 2025 వరకు గలదు అని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున 2020 సంవత్సరములో 1000 రూపాయలు చెల్లించి ఎల్.ఆర్.ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31 మార్చి 2025 లోగా పూర్తి ఫీజు చెల్లించి 25% రాయితీ పొందగలరన్నారు. కావున ఇట్టి అవకాశాన్ని వెంటనే వినియోగించుకొని మీ యొక్క ప్లాటును క్రమబద్ధీకరించుకోగలరని తెలిపారు. భవిష్యత్ లో మీరు గృహ నిర్మాణం చేసుకోవడానికి అధిక రుసుము చెల్లించే అవకాశము ఉండదన్నారు. అలాగే కొత్తగా ఇచ్చిన సూచనల ప్రకారం, నిషేధిత భూములు కానివి, వాటర్ బాడీస్ కి 200 మీటర్ల వెలుపల గల సుమారు 2200 ప్లాట్లకి సంబంధించి కూడా దరఖాస్తుదారులకి ఫీజు ఇంటిమేషన్ లెటర్లు వెళ్లడం జరిగిందన్నారు. వాళ్ళు కూడా 25% రాయితితో ఈ పథకాన్ని ఉపయోగించుకోగలరన్నారు. సందేహాలకు హెల్ప్ లైన్ నెం 8341881864 సంప్రదించండన్నారు.

## శ్రీవారి సన్నిధిలో చర్లపల్లి



**భూపాల్ పల్లి చట్టం ప్రతినిధి :** కలియుగ దైవం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని తిరుమల కొండ మీద కొలువు అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్, కుటుంబ సమేతంగా దర్శించుకూన్నారు. సోమవారం రోజున సుమారు నాలుగు గంటల పాటు లైన్లో నిలబడి స్వామి నీ దర్శించు కొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారం వెంకన్న స్వామి అని,ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి లో ముందంజ లో వుండాలని కోరారు. అలాగే స్వామి వారికి తల నీలాలు సమర్పించారు. తిరుపతిలోని పద్మావతీ అమ్మవార్లు, శ్రీకాళ హస్తి లోని శ్రీ కాళ హస్తీశ్వర స్వామి నీ కూడా దర్శించుకున్నారు.

## మీ ఆత్మ విశ్వాసమే విజయానికి మెట్టు..

- **విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ**
- **ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్**




**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో సోమవారం మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు.భైంసా పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, వేదం తపోవన్ హైస్కూల్, శ్రీ సరస్వతి శిశుమందిర్ (సుభద్రనిలయం), వికాస్ హైస్కూల్, గౌతమి హైస్కూల్ లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ తరుపున ట్రస్ట్ ఛైర్మెన్ మోహన్ రావ్ పటేల్ గ్రామస్థుల సమక్షంలో ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని, తల్లిదండ్రులకు ,గురువులకు మంచి పేరుతీసుకురావాలన్నారు. చదివేమెళకువలు, అనుసరించాల్సిన విధానంపై వివరించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని, ప్రతి ఒక్కరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు పై చదువులు చదవడానికి ఏదైనా ఇబ్బంది ఎదురైతే మా ప్రజా ట్రస్ట్ సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు మోహన్ రావ్ పటేల్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,పాఠశాల అధ్యాపకులు, ట్రస్ట్ టీం సభ్యులు భైంసా పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదములు




**చట్టం ఆర్మూర్:**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో సోమవారం రోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐలాపూర్ గ్రామ ఎస్సీ హాస్టల్ కు 2,45,00000 నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృషరావుకి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కూమర్ రెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మొట్ట మొదట ఐలపూర్ ఎస్సీ హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉన్నదని వినయ్ కుమార్ రెడ్డి, ద్వారా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్, దృష్టికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్తే కలెక్టర్ మేము వెళ్లిన 15 రోజులకి ఐలాపూర్ హాస్టల్ కు వచ్చి హాస్టల్ను తనిఖీ చేసినారన్నారు. కలెక్టర్ ద్వారా వినయ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంతన్న దృష్టికి తీసుకెళ్లి హాస్టల్ భవనానికి కచ్చితంగా నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. దాని ఫలితంగానే నేడు ఐలాపూర్ హాస్టల్ కి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులు ఏవైనా గాని అవి కాంగ్రెస్ తోనే సాధ్యం ఒక్కరోజు అసెంబ్లీలో మాట్లాడినంత మాత్రాన మేము మంజూరు చేశామని ప్రతిపక్ష నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరిగిన ఈ సంవత్సర కాలం పాటు ఏదైనా అభివృద్ధి జరిగిన కాంగ్రెస్ పార్టీ ద్వారానే జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా వినయ్ అన్న ఆధ్వర్యంలో నియోజవర్గ ప్రజలందరికీ అభివృద్ధి పొలాలు అందుతాయని తెలియజేస్తున్నాం అన్నారు. నిధులు మంజూరు చేసినటువంటి ముఖ్యమంత్రికి మరొక్కసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎఎంసి డైరెక్టర్ పెంట ఇంద్రుడు, ఐలపూర్ మాజీ సొసైటీ చైర్మన్ మీసాల లక్ష్మినారాయణ, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, డీసీసీ డెలిగేట్ దేవిదాస్ గౌడ్, చింరాజ్ పల్లి మాజీ సర్పంచ్ తోట గణేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యూసఫ్, ఐలపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు, మండల కిసాన్ కేత్ అధ్యక్షులు దమ్మాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుర్ల వెంకటేశ్వర్లు కు సన్మానం



**చట్టం /పరకాల:** వరంగల్ హనుమకొండ జిల్లాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడి గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నాగుర్ల వెంకటేశ్వర్లు కు శాలువాతో సత్కరించి,శుభాకాం క్షలు తెలిపిన అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు. గత 35 సం"రా లుగా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ రంగంలో వరంగల్, హనుమ కొండ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ కి ఎనలేని సేవలు అందిస్తూ.. ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తూ ఎరువుల, పురుగు మందులు విత్తనంపై దుకాణాల యజమానుల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అను నిత్యం కృషి చేస్తూ..వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.

## పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు...

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**



**చట్టం మెదక్ ప్రతినిధి :**సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచారం, రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే M.N.కెనాల్ కాలువను మరియు దానికి సంబంధించిన పిల్లకాలువల ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదలశాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు.ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు.సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్ చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని చెప్పారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

- **జిల్లా ఎన్ఎస్ యు ఐ నాయకులు జంగం శశిధర్**



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణం లోని పలు ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులను కలిసి రాబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతంగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణత రావాలని నిర్మల్ జిల్లాకి మంచి పేరు తెచ్చి జిల్లాని ఇంటర్మీడియట్ ఫలితాల్లో ముందంజలో ఉంచలని విద్యార్థులకు నిర్మల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు జంగం శశిధర్ కోరారు. ఈ సందర్భంగా వారికి రాబోయే ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ లో ఎగ్జామ్ పాడ్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ నాయకులు భూషణ్, భైంసా మండలం నాయకులు జంగ్మే సాకేత్, బాసర మండల నాయకులు గుడ్డోళ్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి రక్త దానం

- **లయన్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ముత్యంరెడ్డి**




**చట్టం, భైంసా :** మహారాష్ట్ర పేషెంట్ ఎమర్జన్సీ ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా డాక్టర్ వృత్తిలో పెద ప్రజలకు సేవ చేస్తు తను సమాజం కోసం తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఫోన్ చేసిన స్పందించి వెంటనే డాక్టర్ ముత్యం రెడ్డి గారు స్పందించి జీవందన్ బ్లడ్ బ్యాంక్ వచ్చి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది . ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత డాక్టర్ ముత్యం రెడ్డి ప్రత్యేక ధన్యవాదముల.. ఇవ్వడం జరిగింది. ఇలాగానే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.రక్తదానం యొక్క ప్రాధాన్యతగురించి తెలిపారు. రక్తదానం ద్వారా మూడు ప్రాణాలను కాపాడవచ్చు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి వ్యక్తి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటవచ్చు. ఇటువంటి మంచి కార్యము వలన డాక్టర్ ముత్యం రెడ్డి చూపించిన ఆదర్శం సమాజంలో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందనీ ఆపదలో మేమున్నాం అంటున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ అండ్ టీం భైంసా ఒక ప్రకటనలో తెలిపారు.

## డిగ్రీ కళాశాల లెక్చరర్ కు ఘనంగా సన్మానం



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఉత్తమ అధ్యాపకుడిని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ జిల్లాలోని నరసాపురం డాక్టర్ వైయస్ కళాశాలలో ఏడు రోజుల జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర కంటైజెంట్ , లీడర్ గా పడిగల సుదర్శన్, ఉత్తమ వాలెంటర్ చింత గంగ ప్రసాదును ఎంపిక చేశారు. ఇరువురు చక్కని ప్రతిభ కనబరిచినందుకు, సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, పూలమాల శాలువాలతో అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాస్, లావణ్య, శంకర్, మొయినుద్దీన్, భూమన్న గంగాధర్, రాజు, క్రాంతికుమార్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ల బాలాజీకి ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాలు, డాక్టరేట్ పట్టా ప్రదానం



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం భైంసా మండలం ఈలేగాం గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త గాయకుడు కవి రెడ్ల బాలాజీ కు అరుదైన గౌరవం దక్కింది వృత్తిరీత్యా ప్రభుత్వ తపాలా శాఖలో పనిచేస్తారు వారి సేవలు కవిత్వాన్ని గుర్తించి గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసి ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాద్, రవీంద్ర భారతి: శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వేడుకలో ప్రముఖ కవి, రచయిత, మోటివేషన్ స్పీకర్ రెడ్ల బాలాజీకి ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాలు అందజేశారు.ఈ వేడుకలో జాతీయ ఉగాది పురస్కారం, జాతీయ విశ్వశాంతి పురస్కారం, బంగారు పతాకం వంటి గౌరవ ప్రధానమైన పురస్కారాలతో పాటు, డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ఇంగ్లాండ్ తరఫున గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయబడింది.ఈ పురస్కారాలను ప్రముఖ కవి, రచయిత డాక్టర్ దూడపాక శ్రీధర్ ప్రముఖ సినీ దర్శకుడు సముద్ర గారు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పలువురు కవులు, రచయితలు, సాహితీ ప్రియులు రెడ్ల బాలాజీ ని గ్రామస్తులు కవులు కళాకారులు ముదురు నియోజకవర్గానికి చెందిన పలువురు గాయకులు స్నేహితులు బంధువులు శ్రేయోభిలాషులు హృదయపూర్వకంగా అభినందించారు.

## జనాలపైకి దూసుకెళ్లిన మినీ వ్యాన్..

- **ఒకరికి గాయాలు...**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** సదాశివ నగర్ మండలంలోని లింగపల్లి స్టేజీ వద్ద సోమవారం మినీ వ్యాన్ బీభత్సం సృష్టించింది. అదుపు తప్పి బస్సు కోసం వేచి చూస్తన్న ప్రయాణికులపైకి దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో ఓ మహిళకు తీవ్రంగా గాయాలయ్యాయి. భయభ్రాంతుకుల గురైన ప్రయాణికులు అక్కడి నుంచి పరుగులు తీశారు. వెంటనే స్పందించిన స్థానికులు గాయపడ్డ మహిళను ఆసుపత్రికి తరలించారు.

6

@ChattamTV

మంగళవారం

04.03.2025

CHATTAM NEWS

చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# మావోయిస్టులపై ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలి.. ఆదివాసీ హక్కుల పోరాట వేదిక




**చట్టం, హిమాయత్ నగర్:** ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీలు, మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను నిలిపివేసేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ జి. లక్ష్మణ్, సీఎల్ సీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎన్.నారాయణరావు డిమాండ్ చేశారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రకృతి, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్ని 2024 జనవరి నుంచి ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్లు చేస్తూ అమాయక ఆదివాసీలు, కార్యకర్తల ప్రాణాలను తీసిందని ఆరోపించారు. ఈ ఘటనలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలని సూచించారు.14 నెలల కాలంలో 434 మందిని కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని వారు ఆరోపించారు. మూలవాసీ బచావో మంచ్ నేతలు రఘు, గజేంద్ర, లక్ష్మణ్‌ను గత నెల 27వ తేదీన రాయపూర్ లో ఎన్ఐఏ పోలీసులు అరెస్ట్ చేశారని వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలోని ప్రతి మనిషి జీవించే హక్కు ఉందని ఆ హక్కును కాలరాసేందుకు డబుల్ ఇంజన్ సర్కార్‌గా ప్రకటించుకున్న బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఏర్పాటు చేసిన పోలీసు క్యాంపులను ఎత్తివేసి అక్కడ ప్రజలు స్వేచ్ఛగా జీవించే వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వేదిక నేతలు ఎం.రాజు, రాంబాబు పాల్గొన్నారు.

# రాంగ్‌రూట్‌పై స్పెషల్ డ్రైవ్..!



**చట్టం, సిటీబ్యూరో:** హైదరాబాద్‌లో సురక్షిత ప్రయాణానికి అనుకూలంగా కమిషనరేట్ పోలీసులు చర్యలు చేపట్టారు. రాంగ్‌రూట్‌లో వెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నవారికి చెక్‌పెట్టడానికి డిసైడయ్యారు. నేటి నుంచి స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నట్లు ట్రాఫిక్ విభాగం జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. ప్రమాదాలకు కారణమవుతున్న రాంగ్‌రూట్ డ్రైవింగ్, నంబర్‌ప్లేట్ ట్యాంపరింగ్‌పై ప్రధానంగా దృష్టిపెట్టారు. నగరంలోని అన్ని కూడళ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనదారులు సురక్షితంగా ప్రయాణం చేసేందుకు అనువుగా ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రాంగ్‌రూట్‌పై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. వాహనదారులు రాంగ్‌రూట్‌లో వాహనాలను నడపడం వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎదురవడంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా నంబర్‌ప్లేట్లపై పోలీసులు దృష్టిపెట్టారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం నంబర్‌ప్లేట్‌ను సులభంగా కన్పించే విధంగా పెట్టుకోవాలని ఆర్‌టీఏ అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ రాంగ్‌రూట్, నంబర్‌ప్లేట్ ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. రాంగ్‌రూట్, నంబర్‌ప్లేట్లపై సోమవారం నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జోయల్‌డేవిస్ తెలిపారు.

# వైభవంగా యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు



**చట్టం, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. 3వ రోజు సోమవారం స్వామి వారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి శేష వాహన సేవలో తిరుమాఢ వీధుల్లో ఊరేగారు. సాయంత్రం నిత్యహోమం, చతు స్థానార్చనలు నిర్వహించారు. వైకుంఠంలో స్వామివారికి నిరంతరం సేవా కైంకర్యాలు చేసిన వ్యక్తి అనంతుడు. అతనే ఆది శేషు. అలాంటి ఆదిశేషుడిలో ప్రవాసుదేవుడిలా స్వామివారిని అలంకరించి ఆస్థానం చేశారు. వేదాలు, పురాణాలతో ప్రార్థించారు. భక్తజన బాంధవుడు లక్ష్మీనారసింహుడు ప్రీతిపాత్రమైన శేష వాహనుడిపై తిరు మాఢ వీధుల్లో ఊరేగారు. బ్రహ్మోత్సవ శుభరాత్రుల్లో యాదగిరిగుట్ట కొండపై జ్వాలాకృతిలో సర్పాకారంలో వెలసిన స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా ఆదిశేష వాహనాన్ని భక్తులు కనులారా దర్శించుకున్నారు.

# రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్




**చట్టం, వినాయక నగర్ ( నిజామాబాద్ ):** నిజామాబాద్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంపై సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి వద్దనుంచి లంచం తీసుకున్న సబ్ రిజిస్ట్రార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై సోమవారం ఉదయం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజును సదరు వ్యక్తి వద్ద నుంచి రూ. 10 వేలు లంచం తీసుకున్నాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# శ్రీవారి హుండీకి రూ. 3.63 కోట్లు ఆదాయం



**చట్టం, తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఏడుకొండలపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన టోకెన్లు ఉన్న భక్తులు నేరుగా దర్శనం చేసుకుంటున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 69,592 మంది భక్తులు దర్శించుకోగా 24,273 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 3 63 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# పరీక్షకు 1,2 నిమిషాలుఆలస్యమైనా ఓకే

- **విద్యార్థులు 8.45 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**
- **ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య**

**చట్టం,హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సుమారు పది లక్షల మంది విద్యార్థులు రాయనున్న ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. తొలిసారిగా హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీని సాయంతో ఎగ్జామ్ సెంటర్ ఎక్కడ ఉందో సులభంగా తెలుసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 ఫ్లయింగ్ స్క్వాడ్, 124 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రశ్నా పత్రాలు, ఆన్సర్ షీట్లు జిల్లా కేంద్రాలకు చేరాయని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమన్వయం చేసుకుంటూ పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు.

**గ్రేస్‌టైమ్..**

ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామన్న తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్లను ఇంటర్ బోర్డ్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు 8.45 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరిన కృష్ణ ఆదిత్య.. ఒకటి, రెండు నిమిషాలు ఆలస్యమైన వారిని సైతం అనుమతిస్తామని స్పష్టం చేశారు.

# మహిళలకు ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదే: ఎమ్మెల్సీ కవిత



**చట్టం, హైదరాబాద్:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని ఎమ్మెల్సీ కవిత (Kavitha) విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు. మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. జాగృతి మహిళా కార్యాకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు.సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్‌దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్మికుల జీతాలను పెంచుతామని హామీ ఇచ్చిన విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం..వెంటనే అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఢాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ఎండుతున్న పంటలు



**చట్టం, ధర్మారం :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ధర్మపురి నియోజకవర్గంలో వరి పంటలు ఎండుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్(Koppula Eshwar )ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు.ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయించడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

# ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



**చట్టం, బడంపేట:** ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు .ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని ఆరోపించారు. ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రేవంత్ సర్కార్‌కు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో ఉందన్నారు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కూడా చేయలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉందని మండిపడ్డారు. మాటలు చెప్పడు తప్ప చేతలు మాత్రం శూన్యమని అన్నారు. అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్తల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సునీత బాలరాజ్, లలిత జగన్, నిర్మలారెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



**చట్టం, శివ్వంపేట, :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు (45) అనారోగ్యంతో మృతిచెందారు. అతనికి సోమవారం నాడు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డితో పాటు తోటి ఉద్యోగులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్ జోగు రాములు మృతి బాధకరమని సంతాపం వ్యక్తం చేశారు. ఏపీవో అనీల్‌కుమార్, ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు చింతస్వామి, నాయిని దామోదర్‌రెడ్డి, పోచాగౌడ్, కమ్మరి సురేశ్, సంద్ర సుధాకర్, పిల్లి మధు, బబ్బురి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

# వివాదానికి నిలయంగా బోరబండ పీఎస్.. రెండేళ్లలో మారిన ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు




**చట్టం, ఎర్రగడ్డ, :** బోరబండ పోలీస్ స్టేషన్.. పశ్చిమ మండలం, ఎస్ఆర్ నగర్ డివిజన్‌లో 2023 జూన్ 2వ తేదీన ప్రారంభమైంది. అంటే ఈ పోలీస్ స్టేషన్ ఏర్పడి రెండేళ్లు కూడా పూర్తి కాలేదు. కానీ ఇప్పటివరకు ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు మారారు.ఈ పోలీస్ స్టేషన్‌లో తొలి ఇన్‌స్పెక్టర్‌గా కామల్ల రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. నాలుగున్నర నెలలకు ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. రవికుమార్ స్థానంలో వచ్చిన సుంకర విజయ్ కేవలం మూడు నెలలు మాత్రమే విధులు నిర్వహించారు. ఆ వెంటనే బదిలీ చేశారు. ఆయన స్థానంలో వచ్చిన కె.ఆదిరెడ్డి కూడా ఒక నెల రోజులు మాత్రమే బోరబండ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. బదిలీ వేటు పడటంతో వెళ్లిపోయారు. గతేడాది మార్చి నెలలో ఈ పోలీస్ స్టేషన్‌కు నాలుగో ఇన్‌స్పెక్టర్‌గా సుంకరి వీరశేఖర్ బాధ్యతలు తీసుకున్నారు. తాజాగా వీరశేఖర్‌ను బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరశేఖర్ స్థానంలో మల్కాపురం సురేందర్ బోరబండ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన బదిలీల వెనుక వివాదాస్పద అంశాలు ప్రధాన కారణమని సమాచారం.

# పెళ్లయిన ఆరు నెలలకే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య..



**చట్టం, శేరిలింగంపల్లి:** ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు.. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కానీ వాళ్ల కాపురం మాత్రం సజావుగా సాగలేదు. ఆరు నెలల్లోనే దంపతుల మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. చిన్న చిన్న విషయాలకే గొడవలు జరిగేవి. ఈ క్రమంలోనే జరిగిన గొడవతో మనస్తాపానికి గురైన భార్య.. బలవన్మరణానికి పాల్పడింది. అయితే వరకట్న వేధింపుల కారణంగానే తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తోర్‌మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక (25) పుణేలోని ఎంబీఏ పూర్తి చేసి నగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. ఆమెకు అదే కంపెనీలో పనిచేస్తున్న మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీశ్ చంద్రతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. పెద్దలను ఒప్పించి గత ఆగస్టు 23వ తేదీన గోవాలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. పెళ్లయిన అనంతరం దేవిక, సతీశ్ ఇద్దరూ రాయదుర్గం పరిధిలోని ప్రశాంతి హిల్స్‌లో కాపురం పెట్టారు. కానీ వారి ప్రేమ పెళ్లి ఎక్కువ రోజులు సంతోషంగా లేదు. కొద్దిరోజులకే ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. తరచూ ఏదో విషయంలో గొడవపడుతూనే ఉన్నారు.ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి 11 గంటలకు దేవిక, సతీశ్ చంద్ర గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి లోపలి నుంచి గడియపెట్టుకుంది. సతీశ్ చంద్ర కూడా ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అర్ధరాత్రి 12 గంటల తర్వాత తిరిగి వచ్చాడు. ఆ తర్వాత దేవిక గది తలుపులు పెట్టి ఉండటంతో గట్టిగా కొట్టి చూశాడు. కోపంతో లోపలి నుంచి గడియపెట్టి ఉండటంతో నిద్రపోయిందని భావించి తన గదిలోకి వెళ్లి నిద్రపోయాడు. తెల్లవారుజామున లేచిన సతీశ్ చంద్ర మరోసారి దేవిక గది తలుపులు తట్టినా స్పందించలేదు. ఉదయం పనిమనిషి వచ్చి తలుపుకొట్టిని దేవిక తలుపు తీయలేదు.ఉదయం 10 గంటలకు దేవిక ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా.. అప్పటికీ తలుపులు తీయడంతో అనుమానం వచ్చిన సతీశ్ చంద్ర గది తలుపులు కొట్టాడు. అయినా డోర్ తీయకపోవడంతో.. తలుపులు బద్దలగొట్టి లోపలికి వెళ్లి చూడగా.. గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని ఘటనాస్థలిని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మృతురాలి తల్లి రామలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కట్నం కోసం తరచూ సతీశ్ చంద్ర వేధించడంతోనే తన కుమార్తె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని దేవిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# రామోజీ ఫిలిం సిటీలో ఇంటి స్థలాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు : సీపీఎం



**చట్టం, ఇబ్రహీంపట్నం:** రామోజీ ఫిలిం సిటీలో పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని సీపీఎం జిల్లా నాయకులు పి. జగన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ముకనూరు గ్రామంలో సోమవారం రామోజీ ఫిలింసిటి ఇంటి స్థలాల పోరాట కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పి.జగన్ మాట్లాడుతూ..గత 17 సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఇంకా ప్రజల ఓపికను పరీక్షించాలనుకుంటే అధికారులకు, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 670మంది పేదలకు ఇంటి స్థలాలను కేటాయించి ఇల్లు కట్టుకోవటానికి ప్రొసిడింగ్స్ కూడా ఇచ్చారని.. ఆయన మరణం తర్వాత ఇంటి పట్టాలను అధికారులు తిరిగి తీసుకున్నారని గుర్తుచేశారు. ఇంటి స్థలాలను రామోజీ యాజమాన్యం కబ్జా చేసినా పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అధికారులు, ప్రభుత్వం రామోజీ యాజమాన్యానికి లొంగిపోయారని అన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదులక్షల రూపాయలను ఇవ్వాలని, లేని పక్షంలో త్వరలోనే లబ్ధిదారులకు ఇచ్చిన ఇంటి స్థలాలను సీపీఎం నాయకత్వంలో స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పది మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కృష్ణ, సువర్ణ, సంతోష, సత్యమ్మ, పద్మ, యాదమ్మ, ఇందిరమ్మ, హబీబా, స్వరూపా, అండాలు తదితరులున్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
మంగళవారం
04.03.2025


# ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి


- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
- **మండలాల్లో ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష**

**చట్టం/హనుమకొండ:** ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాలని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరియల్ ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు



సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా విద్యారవి



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షుడిగా విద్యారవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమ సాయిబాబా రవిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది పద్మ పండరి, అర్యమొల సాయిబాబా, అర్జున్ పద్మశాలీ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** కరీంనగర్, నిజామాబాద్,అదిలాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య ఎన్నికయ్యారు.సోమవారం జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఉదయం నుంచి కొమురయ్య తన అధిపత్యం కొనసాగించారు. ఐతే ప్రాధాన్యత క్రమంలో మొదటి, రెండవ విడత ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవ్వరికి రాలేదు. ప్రాధాన్యత క్రమంలో 12 వేలకు మించి ఓట్లను సాధించిన వారిని విజేతలుగా ప్రకటించారు. బిజెపి అభ్యర్థి కొమురయ్యకు 12,959, పిఆర్ టియు అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి 7182, టిపిటిఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్ కు 2621, ఎస్ టి యూ అభ్యర్థి కూర రఘోత్తం రెడ్డికి 428ఓట్లు వచ్చాయి. మొత్తం పోలైన ఓట్లు 25041 కాగా 897 ఓట్లు చెల్లలేదు. 24144 ఓట్లను లెక్కించి గెలుపు కోటాను చేరిన బీజేపీ అభ్యర్థి మల్కకొమురయ్యను విజేతగా ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలాసత్పతి బీజేపీ అభ్యర్థి కొమురయ్య గెలిచినట్లు ప్రకటించారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్ ఆధ్వర్యంలో నోడల్ అధికారి షేఖ్ సలాం కి సోమవారం ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,విద్యార్థిని విద్యార్థులకు తగిన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో వేసవి కాలం దృష్ట్యా మంచి నీళ్ల సౌకర్యం కల్పించి అదే విధంగా ప్రతీ తరగతి గదిలో ఫ్యాన్స్ ఉండే విధంగా చూడాలన్నారు.పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడాలని,పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవంతరాలు జరగకుండా మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు



**చట్టం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో బూర్గంపాడు పోలీసులు పెండింగ్ చలానాలు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ మీ వాహనాలకు పెండింగ్ లో ఉన్న చలానాలు కట్టాలని అదేవిధంగా మందు తాగి డ్రైవ్ చేయొద్దని ఒకవేళ మందు తాగి డ్రైవింగ్ చేస్తే జరగరానిది, ఏదైనా జరిగితే, మీ కుటుంబ సభ్యులకు దిక్కెవురని, ఆలోచించి వాహనాలు నడపాలని, యువత వాహనాలు రాష్ డ్రైవింగ్ చేయవద్దు అని.కంపల్సరీ హెల్మెట్ ధరించాలి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి మీ ద్విచక్ర వాహనాలకు కాగితాలన్నీ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి, యువత మద్యానికి, బానిసలు కావద్దని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకొని మీ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని యువతకు సందేశం ఇచ్చారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే వచ్చి రాని డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కావున మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు ఎస్ఐ రాజేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

0000

## ఏసీబీ వలలో చిక్కిన సబ్ రిజిస్టర్..

- **డాక్యుమెంట్ రైటర్లు పట్టించారని ఆరోపణ..**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** నిజామాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఒకరు ఏసీబీకి చిక్కారు. జిల్లా కేంద్రంలోని కవిత కాంప్లెక్స్ లోని సోమవారం ఉదయం నిజామాబాద్ అర్బన్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెండో సబ్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వర్తిస్తున్న రామ రాజు ఏసీబీకి చిక్కారు. గత కొంత కాలంగా రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ లపై e అవినీతి ఆరోపణలు వచ్చాయి. రామరాజు ఓ వ్యక్తి నుంచి రూ.10వేలు లంచం తీసుకుంటుండగా నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లు కేంద్రంగా ఆర్థిక లావాదేవీలు జరుగుతుండేవి. రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్లు వచ్చిన తరువాత దస్తావేజు లేఖరులను పట్టించుకోకుండా నేరుగా లంచాలు తీసుకుంటూ శ్రీరామరాజును వారే ప్లాన్ ప్రకారం పట్టించారని ఆరోపణలున్నాయి.

## మాదక ద్రవ్యాల పై పోలీస్ కళాకారులతో అవగాహన సదస్సు



**చట్టం గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని, ఎస్సీ కాలనీలో గంజాయి, మత్తు పదార్థాలు, మహిళలపై నేరాలు సైబర్ క్రైమ్ నిర్మూలన కొరకు ప్రజలు అందరూ సహకరించాలని గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు గూడూరు సిఐ సూర్య ప్రకాష్ గారి ఉత్తర్వుల ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక గంజాయి మరియు మత్తు పదార్థాలు, మహిళలపై నేరాలు మరియు సైబర్ క్రైమ్ పై పోలీస్ కళాకారులతో అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చన్నారు.ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక. సమస్యను దృష్టిలో పెట్టుకొని తమ పిల్లలను గమనిస్తూ ఉండాలి అని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటై తమ బంగారు భవిష్యత్తును ఆగం చేసుకోకూడదని అన్నారు. అతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బును సంపాదించాలని ఆశతో యువత గంజాయికి బానిసవుతుందని గంజాయి రవాణా చేయుటకు సహకరిస్తున్నారని అన్నారు ఎవరైనా గంజాయిని విక్రయించిన గంజాయిని తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపా. అదేవిధంగా సైబర్ క్రైమ్ గురించి మాట్లాడుతూ దేశంలో సాంకేతిక రంగంలో ఉద్యోగం వార్తలు వస్తున్నాయి పద్యంలో ప్రజలు వ్యాపారాలు టెక్నాలజీని వినియోగిస్తున్నారు.దీన్ని ఆసరగా చేసుకుని సైబర్ నేరగాళ్లు పలు రకాల ఆర్థిక లావాదేవీలపై కన్నేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వాటిని తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1930, 1098 డయల్ 100, 112 లకు సైబర్ నేరాల బాదితులు పిర్యాదు చేయండి. బాదితులు ఏలాంటి భయాందోళన లేకుండా నేరుగా పిర్యాదు చేస్తే సత్వరమే న్యాయం చేస్తాం. ముఖ్యంగా లోన్ యాప్ ల్లో లోన్ ఇస్తామని మరియు తెలియని వ్యక్తుల పోన్ కాల్స్, మెస్సేజ్ ల లింక్స్ ఓపెన్ చేసి ఇబ్బందులకు గురికావద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఎఎస్సై బిచ్చానాయక్, కానిస్టేబుల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కు పకడ్బందీ ఏర్పాట్లు




**చట్టం, మెదక్ ప్రతినిధి :** రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులు ఆదేశించారు. మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్,తో కలిసి రంజాన్ మాసం పండుగ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్&బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేసి ఉంచాలన్నారు. ఈద్గాల వద్ద తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద చెత్త డబ్బాలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అలాగే దుకాణాల వద్ద ఆహార భద్రత నియమనిబంధనలను తప్పకుండా అనుసరించాలని, వివిధ పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, స్పష్టం చేశారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా ఏమైనా సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నంబర్ లో సంప్రదించాలని కోరారు.ఈ సమన్వయ సమావేశంలో ఆర్డీఓలు మెదక్ ఆర్డిఓ రమాదేవి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జమ్మల నాయక్ మునిసిపల్ కమిషనర్స్, సంబంధిత ఇతర శాఖల అధికారులు మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు ఎఫెక్ట్...

- **మొదలైన సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు..**
- **సన్ ఫ్లవర్ రైతుల కష్టాలపై నిన్న ముఖ్యమంత్రికి హరీష్ రావు లేఖ.. తక్షణమే దిగొచ్చిన సర్కార్..**
- **హరీష్ రావు లేఖతో రైతులకు దక్కిన గిట్టుబాటు ధర**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** పొద్దు తిరుగుడు పంట దిగుబడి ప్రారంభమైనప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై నిన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. మద్దతు ధర రూ. 7280 ఉంటే కొనుగోలు కేంద్రాలు లేక రైతులు రూ. 5500 నుండి రూ. 6000 వరకు దళారులకు విక్రయిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఒక క్వింటాలుకు 1000 రూపాయల చొప్పున నష్టపోతున్న రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హరీష్ రావు హెచ్చరించారు. ఆయన లేఖపై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చింది. ఈరోజు మార్కెట్ యార్డులలో సన్ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నిన్నటి వరకు దళారులకు విక్రయించిన రైతులు నేడు రూ. 7280 రూపాయలకు మద్దతు ధర పొందేలా హరీష్ రావు కృషి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సన్ఫ్లవర్ పంట సాగు చేస్తున్న రైతులంతా ఈ పరిణామం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శివ నంది అవార్డు అందుకున్న గంగ విద్యానికేతన్ విద్యార్థిని..



**చట్టం★భీమ్‌గల్ :** ఆదివారం హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియం జరిగిన నంది అవార్డు 2025 కార్యక్రమంలో చక్కటి ప్రతిభ కనబరిచిన నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ పట్టణానికి చెందిన గంగా విద్యానికేతన్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని పి.మను శ్రీ చక్కటి డాన్స్ తో పెర్ఫార్మెన్స్ చేసినందుకు శ్రీ నంది అవార్డు అందుకోవడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ తెలిపారు.హైదరాబాద్ నంది అవార్డు కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు మాట్లాడుతూ. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం మారుమూల గ్రామం నుంచి వచ్చి అతి చిన్న వయసులో చక్కటి ప్రతిభ కనబరిచి శివనంది అవార్డు అందుకున్న చిన్నారికి అవార్డు మెమోటోతో సత్కరించి అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ. కష్టపడి చదివి ఇలాంటి మరి ఎన్నో అవార్డులు దక్కించుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల కరస్పాండెంట్ కొనియాడారు.

## ప్రజావాణికి 24 దరఖాస్తులు

- **స్వీకరించిన అదనపు కలెక్టర్**




**చట్టం, మెదక్ ప్రతినిధి :** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో శారద



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలం కేశవపట్నం శివారులో నీటి నిల్వ కొరకు పామ్ పౌండ్ వర్కు ఉపాధి హామీ కూలీలు సోమవారం పనులు చేపట్టారు. ఈ పనులను ఏపీవో శారద పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీటి నిల్వ చేయడం. ఇది కరువు పరిస్థితుల్లో వ్యవసాయానికి మరియు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. పని ఎవరు చేస్తున్నారు: ఉపాధి హామీ పథకం కింద కూలీలు ఈ పని చేస్తున్నారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన పథకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి యువకుడికి గాయాలు



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలం కొత్తగట్టు రాజీవ్ రహదారి గ్రామపంచాయతీ దగ్గర పల్సర్ బైక్ అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హుజరాబాద్ మండలం రాజపల్లికి చెందిన మహమ్మద్ హైమద్ (32) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.మహమ్మద్ హైమద్ తన వ్యక్తిగత అవసరాల కోసం సోమవారం కేశవపట్నం వెళ్లి తిరిగి రాజపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, కొత్తగట్టు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడడంతో తలకు తీవ్ర గాయం, మోకాలుకు దెబ్బలు తగలగా స్థానికులు 108కి ఫోన్ చేయడంతో, 108 సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్ గోపికృష్ణ, లు క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

## టెలిఫోన్ ఆవిష్కర్త అలెగ్జాండర్ గ్రాహంబెల్



ఈ రోజు స్మార్ట్ ఫోన్ లేకుండా ఏ పనీ జరిగేటట్టు లేదు. ఈ ఫోనుకి మూలం ఒకనాటి లాండ్ ఫోనే కదా.సుమారు 149 సంవత్సరాల క్రితం ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న రెండు ప్రాంతాల మధ్య ఒక తీగ ద్వారా మాటలు ప్రయాణించాయి. అలా 1876లో తొలిసారిగా మాటల్ని వినిపించిన ఆ పరికరాన్ని అప్పుడు 'విద్యుత్ భాషణ యంత్రం' అన్నారు. అదే మొదటి 'టెలిఫోన్'. అదే నేటి సెల్‌ఫోన్‌కు మాతృక. ఆధునిక సమాచార ప్రసార సాధనాలకూ పునాది. ప్రపంచంలోని ఏ మూలనైనా ట్రింగ్ ట్రింగ్‌మని టెలిఫోన్ మోగిందంటే దాని రూపకర్త ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, దాని ఆవిష్కర్త గుర్తుకొస్తాడు. ఆయనే అలెగ్జాండర్ గ్రహంబెల్.గ్రహంబెల్ మార్చి 3, 1847 న స్కాట్‌లాండ్ లోని ఎడిన్‌బర్గ్ లో జన్మించడం జరిగింది. ఆయన బాల్య జీవితమంతా బ్రిటీష్ పౌరుడిగానే గడిచింది. ఆయనకు ఇద్దరు సోదరులు మెల్విలే జేమ్స్ బెల్, ఎడ్వర్డ్ చార్లెస్ బెల్. వీరిరువురూ క్షయ వ్యాధితో మరణించారు. ఆయన తండ్రి ప్రొఫెసర్ అలెగ్జాండర్ మెల్విలే బెల్. తల్లి పేరు ఎలీజా గ్రేస్. గ్రహంబెల్ చిన్నప్పటి నుంచే ప్రకృతిలోని వింతలపై ఉత్సుకత చూపించేవాడు. వృక్ష సంబంధిత నమూనాలను సేకరించి ప్రయోగాలు చేసేవాడు. ఇంకా కళలు, కవిత్వం, సంగీతమన్నా బోలెడు ఇష్టం. ఎలాంటి ప్రాథమిక శిక్షణా లేకుండానే పియానోను చక్కగా వాయించేవాడు. మిమిక్రీ, వెంట్రిలాక్విజమ్‌లాంటి ప్రదర్శనలతో ఇంటికి వచ్చిన అతిథులను సంతోషపెట్టేవాడు.అతడి తండ్రి వృత్తి రీత్యా ప్రొఫెసర్. తాత, తండ్రి, సోదరులు డిబేట్, భాష, సంభాషణల గురించి పరిశోధనలు చేస్తుండేవారు. ప్రాథమిక విద్యను తండ్రి వద్దే అభ్యసించిన ఈ అబ్బాయి పై విషయాలపైనా శ్రద్ధ చూపేవాడు.మొదట్లో ఎడింబర్గ్ రాయల్ హైస్కూల్‌లో విద్యను అభ్యసించాడు. తన 16వ ఏటనే ఆ స్కూల్‌లో డిబేట్, సంగీత విభాగాల్లో బాల ఉపాధ్యాయుడిగా నియమితుడయ్యాడు.ఆ రోజుల్లోనే ఆయన సోదరులు క్షయ సోకి మరణించారు. కన్నతల్లి వినికిడి శక్తి కోల్పోయింది. ఇది అలెగ్జాండర్ జీవితంలో పెద్ద విషాదం. తల్లికి తన మాటలు వినిపించాలనే ప్రయత్నంలో ఆమె చెవికి దగ్గరగా శబ్దాలు చేసేవాడు. కళ్లలో కళ్లు పెట్టి తన చేతి వేళ్లతో ఆమె నుదిటిని తాకుతూ సంజ్ఞలు చేస్తుండేవాడు. అలా ధ్వని శాస్త్రాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు.పెద్దయిన అలెగ్జాండర్ ఎడింబర్గ్ విశ్వవిద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాల్లో తన విద్యను పూర్తి చేశాడు. మాట్లాడడంలో అడ్డంకులు ఎలా తొలగించు కోవాలనే శాస్త్రంలో ప్రత్యేకమైన తర్ఫీదు పొందాడు. అమెరికా వెళ్లి అక్కడ బోస్టన్ విశ్వవిద్యాలయం లో గాత్ర సంబంధిత శరీర శాస్త్రం (ఓకల్ ఫిజియాలజీ) లో ప్రొఫెసర్‌గా చేరాడు. దురదృష్టవశాత్తు తన తల్లికిలాగానే ఆయన భార్యకు వినికిడి శక్తి పూర్తిగా లోపించింది. దీంతో ఆయన బధిరులు తమ ఆలోచనలను ఎదుటి వారితో పంచుకోవడానికి సంజ్ఞల ద్వారా సంభాషణ చేసే శాస్త్రీయ పద్ధతుల గురించి పరిశోధనలు చేశాడు. విద్యుచ్ఛక్తి ద్వారా శబ్దాన్ని ప్రసారం చేసే ప్రయోగాలూ చేశాడు. బధిరులు వినడానికి కావాల్సిన శబ్ద గ్రాహక యంత్రాలను (హియరింగ్ ఎయిడ్స్) రూపొందించాడు. ఆ పరిశోధనల వల్లే ప్రసార వ్యవస్థకు మూలాధారమైన టెలిఫోన్ పుట్టింది. టెలిఫోన్ ఆవిష్కరణకు 1876లో గ్రహంబెల్‌కు పేటెంట్ లభించింది. శాస్త్ర రంగంలో తొలి అమెరికన్ పేటెంట్ ఇది. ఆ తర్వాత ఆయన ఆప్టికల్ టెలి కమ్యూనికేషన్స్ హైడ్రోఫాయిల్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో ఎన్నో ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో ఆయన ఒకరు. ఆయన తన సంపాదనతో బధిరుల విద్యాలయాన్ని స్థాపించారు.1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభుత్వం ప్రధానం చేసే వోల్టా పురస్కారాన్నిగెలుచుకున్నారు.అలెగ్జాండర్ గ్రాహంబెల్ 1922 ఆగష్టు 2న కెనడాలో తుదిశ్వాస విడిచారు.

**- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా**

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## చెరువులో పడి వ్యక్తి మృతి



**చట్టం, శివ్వంపేట :** ఇంటిలో నుండి వెళ్లిన వ్యక్తి చెరువులో శవమై తేలిన సంఘటన మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బిజిలిపూర్ గ్రామానికి చెందిన నెల్లూరు సాయిలు (29) ఈనెల 1న శనివారం రాత్రి ఇంటినుండి బయటకు వెళ్లిపోయాడన్నారు. మద్యం మత్తులో నెల్లూరు గ్రామ శివారులోని వీరప్ప చెరువులోకి చేపల వేటకు వెళ్లి ఉంటాడని మృతుని బంధువులు అనుమానం వ్యక్తం చేయగా, మృతుని కుటుంబికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు..

- **సత్వర చర్యలు తీసుకోకపోతే చర్యలు ..**
- **ప్రజావాణి కి టైం పాస్ కోసం రావద్దు..**
- **జిల్లా కలెక్టర్..**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు వహించరాదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవన్ అన్నారు సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. భూముల సమస్యలు, రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయాలని, రైతు భరోసా అందజేయాలని, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, మున్సిపల్ రోడ్లు ఆక్రమణకు గురవుతున్నాయని, తదితర అంశాలపై 52 ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ... ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీ లపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్ రావు ఇలాకాలో ఎండుతున్న పంటలు


- **నీటి మంత్రిగా ఉండి కూడా సొంత నియోజకవర్గంలో కాలువలు తవ్వించలే**
- **అధికారం పోగానే రైతులపై మొసలి కన్నీరు**
- **డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గంలో పంటలు ఎండుతూ దిక్కు తోచని స్థితిలో రైతులు ఉంటే పట్టించుకోకుండా స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఇతర నియోజకవర్గాల్లోని రైతులపై మొసలి కన్నీరు కార్చటం సిగ్గుచేటని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ విమర్శించారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీరు ఇవ్వటం లేదని రైతుల వద్ద మొసలి కన్నీరు కార్చటం హరీష్ రావ్ దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. సిద్దిపేట నియోజక వర్గంలో రెండు ప్రాజెక్టులు రంగనాయక సాగర్,అన్నపూర్ణ పోచమ్మ సాగర్ ఉన్నప్పటికీ పది సంవత్సరాలు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉండి చెరువులు,కుంటలకు నీరు చేరే విధంగా కాలువలు తవ్వకుండా కాలయాపన చేసి నియోజకవర్గ రైతుల ఉసురు తీస్తున్నాడని మండిపడ్డారు. నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసినా కూడా తన సొంత నియోజక వర్గంలో కాలువలు తొవ్వించకుండా కాలయాపన చేసిన హరీష్ రావుకు రైతుల గురుంచి మాట్లాడే అర్హత లేదన్నారు. నీటి పారుదల శాఖా మంత్రిగా ఉండి ప్రాజెక్టులు నిర్మాణంలో కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయటంతో ప్రాజెక్టులు కూలిపోయాయన్నారు. మొదలు తన సొంత నియోజకవర్గంలో రైతులను ఆదుకొనుటకు అన్ని చెరువులకు, కుంటలకు నీరు వచ్చే విదంగా కృషిచేసి పంటలు ఎండకుండా చూస్తూ ఇతర నియోజకవర్గాల్లో రాజకీయాలు చేయాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి పై,కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోకుండా తన నియోజకవర్గ రైతులను పట్టించుకోవాలని హితవు పలికారు.ఇరిగేషన్ శాఖ అధికారులతో రివ్యూ చేసి కాలువలు తవ్వే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని,రైతుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కృషిచేస్తున్నాయన్నారు.ఈ సమావేశంలో నాయకులు కొరిమి రాజు,బర్ల స్వామి,మందపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకని గెలిపించిన ఉపాధ్యాయులు


- **కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**చట్టం, భైంసా :** ఏడాది కాంగ్రెస్ పాలనపై మేధావులు సరియైన తీర్పు చెప్పారు.. బిజెపి అభ్యర్థి మల్క కోమరయ్యను గెలిపించి, ఉపాధ్యాయ లోకం కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పారు. ప్రథమ ప్రాధాన్యత ఓట్లతోనే బిజెపి అభ్యర్థి గెలిచి చరిత్ర సృష్టించారు. ఇది బిజెపికి మరో ఘనమైన విజయం. ప్రశ్నించే గొంతు కను గెలిపించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. ముధోల్ నియోజకవర్గం నుండి పెద్ద మొత్తంలో ఉపాధ్యాయులు బిజెపి పక్షాన నిలవడం తో నిరంతరం వారి సమస్యల పరిష్కారానికి బిజెపి ఎల్లప్పుడు వెన్నంటే ఉంటుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేసిన బిజెపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు తొలిమెట్టు... ప్రజల పక్షాన నిరంతరం బిజెపి పోరాడుతుంది.

## చీకటితో కమ్ముకున్న చౌరస్తాలు...

- **వీధి దీపాలను పట్టించుకోని సిద్దిపేట మున్సిపల్ అధికారులు....**
- **స్వచ్ఛ సిద్దిపేట పేరు మర్చిపోయారా...!**
- **కాంగ్రెస్ పాలన.. ప్రజాపాలన తీరు ఇదేనా అంటున్న ప్రజలు..**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణం లోని క్లాక్ టవర్ చౌరస్తా లో విద్యుత్ కార్యాలయం ముందు చీకటితో కమ్ముకున్న చౌరస్తాగా మారింది. వీధి దీపాలు పని చేయని పరిస్థితి... వీధి దీపాలు పని చేస్తున్నాయా లేవా అని పట్టించుకోని మున్సిపల్ అధికారులు... గత ప్రభుత్వంలో సిద్దిపేట పట్టణంలోనీ వీధులలో , చౌరస్తాలలో వీధిదీపాలతోటి కలకలలాడుతూ తెలంగాణ మొత్తంలో... వీధి దీపాల కాంతులతో సిద్దిపేట వెలిసింది అని చెప్పవచ్చు . ప్రభుత్వం మారిన తర్వాత సిద్దిపేటలోనీ మున్సిపల్ అధికారుల పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు వ్యవహరిస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు...ఈ ప్రభుత్వంలో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని అంటున్న ప్రజలు ..సిద్దిపేటలో ఏం జరుగుతుందో తెలియనీ కాంగ్రెస్ పాలన.. ప్రజాపాలన తీరు ఇదేనా అంటున్న ప్రజలు..

# పరీక్ష భయం విడిచి, విజయాన్ని సాధించండి

- **మోటివేషనల్ స్పీకర్, లైఫ్ కోచ్ వాడేకార్ లక్ష్మణ్**

**చట్టం, భైంసా;** ప్రియమైన ఇంటర్మీడియట్ విద్యార్థులారా, పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే, కానీ చాలా మంది విద్యార్థులు వాటిని ఒక పెద్ద భయంగా భావిస్తారు. నిజానికి, పరీక్షలు భవిష్యత్తును నిర్ధారించేవి కాదు, అవి కేవలం మీ జ్ఞానాన్ని అంచనా వేసే ఒక సాధనం మాత్రమే. కాబట్టి, భయాన్ని వదిలేసి, విజయాన్ని అంగీకరించడానికి సిద్ధంగా ఉండండి.

**పరీక్ష అంటే భయం కాదు – ఇది ఓ అవకాశం!**

విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం, పట్టుదల, సమయపాలన, లక్ష్యం స్పష్టంగా ఉండటం చాలా అవసరం. పరీక్షల గురించి భయపడటంతో పాటు ఒత్తిడికి గురి కావడం సహజం. కానీ, ఈ భయం, ఒత్తిడిని అధిగమించడం ఎలా? చక్కటి ప్రణాళిక, సరైన దృక్పథం ఉంటే మీరు నమ్మశక్యం కాని విజయాలను సాధించగలుగుతారు.

**స్ట్రెస్ మేనేజ్మెంట్ ఒత్తిడిని తగ్గించుకోవడం ఎలా?***

ఆత్మవిశ్వాసం కలిగి ఉండండి: మీరు చదివింది చాలు, మీరు తప్పకుండా పరీక్షను విజయవంతంగా రాయగలుగుతారు. నెల్లెలా చదివినదాన్ని చివరి నిమిషంలో పూర్తిగా మార్చేయాలని భావించకండి. సాధ్యమైనంత వరకు ఇప్పటివరకు చదివిన విషయాలను పునరావృతం చేయండి.ధ్యానం, ప్రాణాయామం చేయండి: ఇది మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతుంది. పంచు వ్యాలిడిటీ ఉంచుకోండి: మీ మనసులో "నేను సాధించగలను" అనే భావన పెంచుకోండి.

**సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎలా?**

ఉదయం 4 నుంచి 8 గంటల వరకు మన మెదడు ఉత్తేజంగా పనిచేస్తుంది, కాబట్టి ఈ సమయంలో కఠినమైన విషయాలను చదవండి.

రాత్రివేళ అతి కష్టమైన టాపిక్స్ చదవడం కాకుండా, రివిజన్ చేసుకోవడం మంచిది.

పరిగణనీయమైన విరామాలు తీసుకోవడం మానవ మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. 45 నిమిషాల చదువు - 10 నిమిషాల విరామం నియమాన్ని పాటించండి.

ముఖ్యమైన అంశాలను కాస్త సంక్షిప్తంగా లిఖించుకోవడం మంచిది, ఇది పరీక్ష ముందు మళ్లీ చదవడానికి సహాయపడుతుంది.

**పరీక్ష రాయడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు:**

ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకుని సమయాన్ని ప్లాన్ చేసుకోండి.

తేలికైన ప్రశ్నలకు ముందు సమాధానం రాయండి, తద్వారా మొదట మంచి మార్కులు సంపాదించుకోవచ్చు.

సమాధానాలను శుభ్రంగా, స్పష్టంగా రాయండి. ముఖ్యమైన అంశాలను హైలైట్ చేయండి.

సమయం మిగిలితే పునఃసమీక్ష చేయండి. చిన్న తప్పులు సరిదిద్దుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది.

**మంచి లక్ష్యం ఏర్పరచుకోవాలి**

ఇంటర్మీడియట్ పూర్తయ్యాక మీరు ఏం చేయాలనుకుంటున్నారు? డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, సివిల్స్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు——ఏదైనా కావచ్చు. కానీ మీకు సరైన లక్ష్యం ఉంటేనే మీరు దానిని చేరుకోవచ్చు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడమే కాకుండా, దానిని చేరుకునే మార్గాన్ని కూడా స్పష్టంగా నిర్ణయించుకోండి. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్షిప్ స్కిల్స్‌ను మెరుగుపరచుకోవడం కూడా ముఖ్యమే.

**ఆత్మవిశ్వాసమే విజయానికి తాళంచెవి**

ఈ పరీక్షలు మీ జీవితాన్ని నిర్ధారించవు, కానీ మీ భవిష్యత్తు కోసం ఒక గొప్ప మెట్టుగా ఉపయోగపడతాయి.



కాబట్టి, భయపడకుండా, ఒత్తిడికి గురి కాకుండా, సరైన ప్రణాళికతో ముందుకు సాగండి. మీ శ్రమకు, సమయపాలనకు మంచి ఫలితాలు రావడం ఖాయం. "మీ ఆత్మవిశ్వాసమే మీ విజయానికి మొదటి మెట్టు!" మీరు పరీక్షల్లో రాణించాలని మనసారా కోరుకుంటున్నానని ఒక ప్రకటనలో
**వాడేకార్ లక్ష్మణ్**
**(మోటివేషనల్ స్పీకర్, లైఫ్ కోచ్)**
**9490141824 తెలిపారు**

## వరంగల్‌ఖమ్మంనల్గొండ టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డి.. మూడో స్థానానికే పరిమితమైన కాంగ్రెస్



**చట్టం ;**రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు వచ్చేశాయి. వరంగల్‌ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి, రేవంత్ రెడ్డి సన్నిహితుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మూడో స్థానానికే పరిమితమయ్యాడు. అలుగుబెల్లి నర్సిరెడ్డి రెండో స్థానంలో ఉన్నారు. ఇక ఈ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ కోదండరామ్‌కు భారీ షాక్ తగిలింది. ఆయన బలపరిచిన పన్నాల గోపాల్‌రెడ్డికి కేవలం 24 ఓట్లు మాత్రమే వచ్చాయి.ఈ సందర్భంగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరెన్ని కుట్రలు చేసినప్పటికీ అంతిమంగా టీచర్లే గెలిచారని అన్నారు. తనపై బాధ్యత ఉంచి తమ అమూల్యమైన ఓటువేసి ఎమ్మెల్సీగా విజయం చేకూర్చి పెట్టినందున ఇక నుంచి రానున్న రోజుల్లో పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పటిష్టపరిచే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఓడిపోయినప్పటికీ విద్య ప్రైవేటీకరణ కాకుండా పోరాటం చేస్తానని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. హర్షవర్ధన్ రెడ్డి ఎలిమినేషన్ తర్వాత నర్సిరెడ్డి గెలవననే ఆలోచనతో కౌంటింగ్ సెంటర్ నుండి బయటికి వెళ్లి మీడియా మిత్రులతో మాట్లాడారు.. ఓటమి అనేది సహజమని గతంలో నాకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన ఉపాధ్యాయులు ఎప్పుడూ శ్రీపాల్ రెడ్డికి ఇచ్చినట్లు తెలిపారు. మరోసారి తనకు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఓట్లు వేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన రానున్న రోజుల్లో విద్యా వైద్యం వ్యాపారీకరణ కావద్దు అని డిమాండ్‌తో పోరాటం చేస్తానన్నారు. శ్రీపాల్ రెడ్డి విజయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్న ఆయన రానున్న రోజుల్లో విద్యాభివృద్ధి కోసం విద్య ప్రైవేట్ స్వీకరణ కాకుండా చూడడం కోసం పోరాటం చేస్తానని అన్నారు.

## ఓ మహాత్మా మన్నించు.. గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్‌కు..

**గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుంది: హరీశ్‌రావు**




**చట్టం హైదరాబాద్:** కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా, తుడిచేస్తా అనే కురచ బుద్ధితో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి జాతిపిత గాంధీజీ కూడా టార్గెట్ అయినట్టున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు (Harish Rao) విమర్శించారు. గాంధీ పేరు చెప్పి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవడమే తప్పు, ఆయన పట్ల, ఆయన సిద్ధాంతాల పట్ల కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదని మండిపడ్డారు. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనేది గాంధీ గారి సిద్ధాంతం అయితే, రేవంత్ రెడ్డిది చెడు విను, చెడు చూడు, చెడు మాట్లాడు అనే సిద్ధామని ధ్వజమెత్తారు. అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేయడానికి ఆయన అనుసరిస్తున్న మూల సూత్రం ఇదేనని విమర్శించారు. సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ముందు ఉన్న విగ్రహాన్ని చూసుకోవడం చేదకానీ బాపు ఘాట్ పునరుద్ధరిస్తామని బడాయి కొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్ పార్టీకి, గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుందన్నారు. నాడు ఎంతో ఆడంబరంగా ఆవిష్కరించుకున్న గాంధీ విగ్రహం.. నేడు నిర్వహణ లేక ఈ స్థితిలో ఉండటం బాధకరమని చెప్పారు. ఓ మహాత్మా మన్నించు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'అక్టోబర్ 2, 2022 గాంధీ జయంతిని పురస్కరించుకొని నాడు సీఎంగా ఉన్న కేసీఆర్ గారు గాంధీ ఆసుపత్రి ముందు ఆవిష్కరించిన గాంధీ గారి కాంస్య విగ్రహం ఇది. కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా, తుడిచేస్తా అనే కురచ బుద్ధితో ఉన్న సిఎం రేవంత్ రెడ్డికి జాతిపిత గాంధీజీ కూడా టార్గెట్ అయినట్టున్నారు. గాంధీ పేరు చెప్పి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవడమే తప్పు, ఆయన పట్ల, ఆయన సిద్ధాంతాల పట్ల కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదు. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనేది గాంధీ గారి సిద్ధాంతం అయితే, రేవంత్ రెడ్డి ది చెడు విను, చెడు చూడు, చెడు మాట్లాడు అనే సిద్ధాంతం. అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేయడానికి ఆయన అనుసరిస్తున్న మూల సూత్రం ఇదే.గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్ పార్టీకి, గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుంది. ఉన్న గాంధీ విగ్రహాన్ని చూసుకోవడం చేత కాదు, కానీ బాపు ఘాట్ పునరుద్దరిస్తమని బడాయి కొడుతున్నడు. ఆనాడు ఎంతో ఆడంబరంగా ఆవిష్కరించుకున్న గాంధీ విగ్రహం, నేడు నిర్వహణ లేక ఈ స్థితిలో ఉండటం బాధాకరం. ఓ మహాత్మా మన్నించు!' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## సంగారెడ్డి దారుణం.. తల్లిని కత్తితో పొడిచి చంపిన తనయుడు



**చట్టం సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. నవమాసాలు మోసి కని పెంచిన తల్లిని కనికరం లేకుండా హతమార్చాడో(Son stabs mother)దుర్మార్గుడు. ఆస్తి కోసం పాలిచ్చి పెంచి ప్రయోజకుడిని చేసిన కన్నతల్లినే కర్కశంగా కత్తితో పొడిచి చంపాడు. వివరాల్లోకి వెళ్తే..తెల్లాపూర్ దివినో విల్లాస్‌లో నివాసముం టున్న రాధిక (52)ను ఆమె కొడుకు కార్తీక్ రెడ్డి ఉదయం ఆస్తి కోసం తల్లితో గొడవ పడ్డాడు. తల్లిపై కత్తితో దాడి చేసి ఎనిమిదిసార్లు పొడిచాడు.మనించిన స్థానికులు రాధికను హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కార్తీక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, నిందితుడు మత్తు పదార్థాలు సేవిస్తూ, మద్యానికి బానిసైనట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిద్రెల్లిలో పేకట స్వరం పై దాడి

**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా కేంద్రంతోపాటు మండ లలో గ్రామాల్లో అక్రమాలపై కొరడా జులిపిస్తాం. గంజాయి గుట్కా మట్కా పేకాట పై జిల్లా పోలీసులు కదం తొక్కారు. బాసర మండలంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు విస్తృత తనిఖీలు.. నిర్వహించగా మండల పరిధిలోని పరిధిలోని బిదరెల్లిలో పక్కా సమాచారం మేరకు పేకాట ఆడుతున్న ఇద్దరి అరెస్టు, ముగ్గురి పరారీ... 1120 నగదు స్వాధీనం... కేసు నమోదు చేసిన బాసర పోలీసులు.. మండల కేంద్రంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన సహించ బొమని ఎంతటి వారైనా ఉపేక్షించేదెలేదని ముధోల్ సిఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్. తెలిపారు.

## ఓటేయడం రాలే...

- **టీచర్లు.. పట్టభద్రులు.. ఒకరికి మించి మరొకరు**
- **ఒక్కో పోలింగ్ కేంద్రంలో 100 వరకు చెల్లని ఓట్లు**




**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న చాలా మంది పట్టభద్రులు, టీచర్లకు ఓటు ఎలా నమోదు చేయాలో తెలియలేదు. ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాల్సిన వారు అయోమయానికి గురయ్యారు. దీంతో ఒక్క పోలింగ్ సెంటర్ లో సుమారు 90 నుంచి 100 వరకు చెల్లని ఓట్లు నమోదవుతుండడం అభ్యర్థుల్లో టెన్షన్ పెంచుతోంది. పోలైన ఓట్ల నుంచి చెల్లని ఓట్లను కౌంటింగ్ సిబ్బంది పక్కన పెడుతున్నారు. బ్యాలెట్ పేపర్ పై కొందరు టీచర్లు సంతకాలు చేయగా, మరికొందరు టీచర్లు, పట్టభద్రులు నంబర్లు వేయాల్సిన చోట రైట్ మార్క్ చేశారు. చాలా మంది టీచర్లకు ఓటు వేయడంపై అవగాహన లేని విషయం తేటతెల్లమైంది. గ్యాడ్యుయేట్ల ఓట్లను 21 టేబుళ్లలో, టీచర్ల ఓట్లను 14 టేబుళ్లపై లెక్కిస్తున్నారు. అభ్యర్థులు, వారి తరఫు ఏజెంట్ల సమక్షంలో చెల్లని ఓట్లు, చెల్లుబాటు అయ్యే ఓట్లను సిబ్బంది వేరు చేస్తున్నారు.

## ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** రంజాన్ పండగ సందర్భంగా శాంతి భద్రతల విషయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు విఆర్ విత్ యు అంటూ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీసులతో సోమవారం ఎల్లారెడ్డిలోఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రధాన వీధుల గుండా బాలికల పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాల, రాధాస్వామి సత్సంగ్ నుంచి 4 కిలోమీటర్ల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 40 మంది రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పాల్గొన్నారు

## ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవు: కేటీఆర్



**చట్టం హైదరాబాద్:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (SLBC) సొరంగం ప్రమాదానికి కారణం కేసీఆర్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) ఫైరయ్యారు. ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలో మీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వం పైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు.మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 20052014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తి చేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com